కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 15 డిసెంబర్ 2023 16 పేజీలు




## సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన మంత్రి శ్రీధర్‌బాబు



2లో...

# పోలీసు అధికారుల్లో టెన్షన్.. టెన్షన్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఐఎఎస్, ఐపిఎస్ కీలకమైన శాఖల అధికారులను బదిలీలు చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మార్క్‌ను చూపిస్తున్నాడు. తనదైన శైలిలో ఈ బదిలీల వ్యవహారం జిల్లాలకు, ప్రముఖ పట్టణాలకు కూడా వ్యాపిస్తుందన్న ఊహాగానాలతో పోలీసు అధికారుల్లో టెన్షన్ విపరీతంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర రాజధానిలోనే కాకుండా నియోజక వర్గ స్థాయి కేంద్రాల్లో ముఖ్య పట్టణాల్లో కూడా ఈ పోలీసు అధికారులను మారుస్తారన్న వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని డిసిపిలు, ఎసిపిలతోపాటు ముఖ్యమైన టౌన్లలోని సిఐలను, సింగల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలను కూడా మారుస్తారన్న వధంతులు వినిపిస్తున్నాయి.

2 లో..

**రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రక్షాళనతో అధికారులకు త్వరలో బదిలీలు ?**

**బదిలీలపై వ్యాపిస్తున్న వధంతులతో పోలీసు అధికారుల్లో టెన్షన్**

### జగిత్యాలలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో

# ఐటీ అధికారుల తనిఖీలు





9 లో..

**సుమారు 300 కోట్ల ట్యాక్స్ గోల్‌మాల్**

**ఆడిటర్, తన అసిస్టెంట్ సూత్రదారులు**

**కార్యాలయంలో కొనసాగుతున్న తనిఖీలు**

**పూర్తిగా వివరాలు తెలియాల్సి ఉంది**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయని సమాచారం మేరకు హైదరాబాద్ కరీంనగర్ వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ అధికారులు జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం చేరుకొని తనిఖీలు చేశారు.

### పట్టుదలతో దివ్యాంగులు

# అన్ని రంగాల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్‌లో జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 10 నుంచి 16 సంవత్సరాల లోపు వయస్సు, 17 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగులకు వేర్వేరుగా నిర్వహించిన ఆటల పోటీల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ ప్రారంభించారు.

2లో...

### భారత్ సంకల్ప్ యాత్రను జిల్లాలో

# ప్రభావవంతంగా జరిగేలా చూడాలి



2లో...

**పథకాలపై అవగాహన పెంచడం, ఎన్‌రోల్‌మెంట్ ఈ కార్యక్రమ లక్ష్యం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 14, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం.. పథకాలు అర్హులకు అందేలా తెలియజేయడానికి రూపొందించిన కార్యక్రమమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రచారంలో భాగంగా నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను జిల్లాలో విజయవంతం చేసేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని చెప్పారు.

# సింగరేణి ఎన్నికల వాయిదా కోరుతూ హైకోర్టుకు అభ్యర్థన



2 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో వ్యాపించున్న సింగరేణి కాలరీస్ ఏరియాలో ఈ నెల 27వ తేదీన జరిగే ఎన్నికలను కొంత కాలం తరువాత ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ కార్యదర్శి ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది.

# పోలీసు అధికారుల్లో టెన్షన్... టెన్షన్

మొదటి పేజి తరువాయి..

ఈ దరిమిల పోలీసు అధికారులు సైతం అధికార పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు తమ బదిలీల విషయమై సంప్రదిస్తున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంతకాలంగా ఉన్న పోలీసు అధికారులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు నియమించినందు వల్ల వారికే అనుకూలంగా ఉంటారని, ప్రస్తుతం ఉన్న పోలీసు అధికారులు వారి వారి స్థాయిని బట్టి పరిచయాలు, సంప్రదింపులు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఆ పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రస్తుతం ఉన్న పోలీసు అధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన తీరు ఇప్పుడు పోలీసులను, బిఆర్ఎస్ నాయకులను ఆందోళనకు గురి చేస్తుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, తమకు అనుకూలమైన పోలీసులను మార్చాలని తాజాగా ఇందుకోసం సిఐలు, ఎసిపిపై స్థాయి అధికారుల జాబితాలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. బిఆర్ఎస్ పాలనలో పార్టీకి గానీ, ప్రజాప్రతినిధులకు గానీ అంటకాగిన పోలీసులు ప్రస్తుత రాజకీయ పార్టీ నాయకులతో సమన్వయంతో వ్యవహరించకపోవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు అనివార్యంగా బిఆర్ఎస్ పార్టీ మంత్రుల, ఎమ్మెల్యేల మాటలు, ఆదేశాలు అమలు చేసినందు వల్ల హఠాత్తుగా రాజకీయాలు రాష్ట్ర వ్యాప్తంగా మారడంతో పోలీసు అధికారులు చిక్కుల్లో పడ్డట్లు కనిపిస్తుంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అతి ఉత్సాహంతో మాట్లాడిన పోలీసులకు ఇప్పుడు ఏం జరుగుతుందోనని చెమటలు పడుతున్నాయి. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వ్యవహరించడం సాధ్యం



కానీ పోలీసులకు ప్రస్తుతం ఎలా సమన్వయం కావాలో అర్థం కావడం లేదు. అయితే కోల్ బెల్ట్ లాంటి ఏరియాల్లో పోలీసులు సిఐలు, ఎసిపిలకు ఈ ప్రాంతం కాస్తా కూస్తో పరిచయం ఉన్నవారిని నియమించేందుకు అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. మొత్తం మీద మరో నెల రోజుల్లో రామగుండం కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు, ముఖ్యమైన పట్టణాల్లో ఉండే పోలీసు అధికారులకు బదిలీలు తప్పవనే వాదనలు వస్తున్నాయి. ఏదైనా రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పుడు పోలీసులకు స్థలమార్పిడి తప్పదని అందరూ భావిస్తున్నారు.

## భారత్ సంకల్ప్ యాత్రను జిల్లాలో ప్రభావవంతంగా జరిగేలా చూడాలి





మొదటి పేజి తరువాయి..

గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో ఈ నెల 15 నుంచి జనవరి 15 వరకు చేపట్టనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన, ఎన్‌రోల్‌మెంట్‌పై జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ యాత్ర నిర్వహణ కోసం జిల్లాకు మూడు వాహనాలు కేటాయించారని, కార్యక్రమంలో బాగంగా సంక్షేమ పథకాల ప్రచార వాహనాలను జిల్లాలోని గ్రామ గ్రామాన పంచాయితీలు, మున్సిపాలిటీలు అనే తేడా లేకుండ అర్హులైన ప్రతి ఒక్కరికి తెలుపాలన్నారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా జాయింట్ సెక్రటరీ అజయ్ గుప్తా వ్యవహరిస్తారని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు జిల్లాలో తమ శాఖ ద్వారా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రగతిని తెలిపే నివేదికలు వెంటనే సిద్ధం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు సిద్ధం చేయాలని శానిటేషన్, ఓడిఎఫ్‌పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో క్యాంపులు ఏర్పాటు చేయలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ, పశుసంవర్ధక, మున్సిపల్ అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై తాజా ప్రగతి నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, డిఆర్‌డిఓ నక్క శ్రీనివాస్, ఐడిఎం మల్లిఖార్జున్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పట్టుదలతో దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

మొదటి పేజి తరువాయి..



దివ్యాంగ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన దివ్యాంగులతో కలెక్టర్ కాసేపు క్యారం ఆడి సరదాగా గడిపారు. భవిత సెంటర్ దివ్యాంగుల కోసం ప్రత్యేక సదరం క్యాంప్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహద పడుతాయని, ఎందులోనూ మేము ఎవరికీ తక్కువ కాదని, అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొని నిరూపించాలని అన్నారు. ఆటల పోటీల అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ పాల్గొని ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, డిఆర్‌డిఓ శ్రీధర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా యువజన క్రీడాశాఖాధికారి ఎ.సురేష్, డిడబ్ల్యూఓ కార్యాలయ పర్యవేక్షకులు, దివ్యాంగుల ప్రతినిధులు వినయ్ చంద్, రవి కిరణ్, స్ఫూర్తి, మనోచైతన్య మానసిక వికలాంగుల పాఠశాలలు, సురక్ష విభిన్న వర్గాల ప్రతిభా వంతుల సంఘంకు చెందిన దివ్యాంగులు, సిడిపిఓలు, సూపవర్ వైజర్లు, సంబంధిత అధికారులు, దివ్యాంగులు తదితరులున్నారు.



## సచివాలయంలో భాధ్యతలు స్వీకరించిన మంత్రి శ్రీధర్‌బాబు



మొదటి పేజి తరువాయి..

**- కుటుంబ సభ్యులతో కలిసి వేదదండితుల ఆశీర్వాదం తీసుకున్న మంత్రి**

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 3వ బ్లాక్‌లో తనకు కేటాయించిన ఛాంబర్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం భాధ్యతలు స్వీకరించారు. వేదపండితుల ఆశీర్వచనాల నడుమ శ్రీధర్‌బాబు మంత్రిగా భాధ్యతలు స్వీకరించి ఫైళ్లపైన సంతకాలు చేశారు. ఈ సందర్బంగా ఆయన సమావేశ మందిరంలో అధికారులతో ఆయా శాఖల పైన సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు తల్లి దుద్దిళ్ల జయమ్మ శ్రీపాదరావు, సతీమణి సీనియరర్ ఐఎఎస్ అధికారిణి శైలజారామయ్యర్, సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబుతో పాటు డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, మంథని ఎంపిపి కొండ శంకర్, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మంథనికి చెందిన పారిశ్రామిక వేత్త సిఎల్ రాజంతో పాటునియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికల వాయిదా కోరుతూ హైకోర్టుకు అభ్యర్థన

మొదటి పేజి తరువాయి..

నూతనంగా ప్రభుత్వం ఏర్పడినందు వల్ల సంక్రాంతి వరకు గడువు ఇచ్చి, ఆ తరువాత ఎన్నికల తేదీని ఖరారు చేయాలని ఎనర్జీ కార్యదర్శి హైకోర్టును కోరినట్లు తెలిసింది. వీరు పెట్టిన పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించినందు వల్ల డివిజన్ బెంచ్ శుక్రవారం నాడు చర్చ జరిపి తీర్పునిచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

## అక్రమ పశువుల రవాణాను అడ్డుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

***రఘునాథపల్లి, డిసెంబరు 14 ప్రభాతవార్త :***

నిబంధనలకు విరుద్ధంగా పశువులను అక్రమంగా తరలిస్తున్న ముఠా సభ్యులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన మండలంలోని కోమల్ల టోల్‌గేట్ వద్ద గురువారం చోటుచేసుకుంది. టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం జిల్లా చర్ల నుంచి హైదరాబాద్‌లోని బహదూరుపూర్కు మూడు డీసీఎంలలో సుమారు 68పశువులను తరలిస్తుండగా పక్కా సమాచారంతో టోల్‌గేట్ వద్ద టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు పట్టుకుని తరలిస్తున్న వారి నుంచి మూడు డీసీఎంలు, ఎనిమిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని పశువులను తరలిస్తున్న కాళ్ల క్రిష్ణ (కొత్తగూడెం), గుండాటి చంటి(మంగపేట), తిపనపెల్లి నరేందర్(ఏటూరునాగారం), ఎండి. ఇర్ఫాన్(ఏటూరునాగారం), గౌస్(పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం), మొర్రె కిరణ్(మంగపేట), బానోతు మధు (కోదాడ)లకు చెందిన వారిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూగజీవులను స్వేచ్ఛగా తిరగనీయాలని, నోరులేని పశువులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ అక్రమంగా కోతకు మండీలకు తరలించరాదని, ఇది చట్టవిరుద్ధమని ఆయన అన్నారు. అక్రమంగా పశువులను తరలిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సీఐ పులి రమేష్, రాంబాబు, ఎస్ఐలు శరత్, లవకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వైద్యసేవలు

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రశాంత్**

***జనగామ టౌన్, డిసెంబరు 14 ప్రభాతవార్త :***

రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కె)లో భాగంగా అంగన్‌వాడీ, పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు వైద్యసేవలు అందిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానికంగా అంగన్‌వాడీకేంద్రాలు, పాఠశాలల్లోని విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలలో గుర్తించిన టంగ్‌టై (నాలుక అతుక్కొని) ఉన్న విద్యార్థులు మల్లేశ్వరి, సృజన, యం.షామీర్, ఉషశ్రీలకు ఉచితంగా గురువారం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, ఆర్‌బీఎస్‌కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ రజని, ఫార్మాసిస్టు సాయికుమార్, వైద్యసిబ్బంది అనూష, సరిత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కార్మిక సంఘాలకు సింగరేణి కార్మిక వర్గాన్ని ఓటు అడిగే హక్కు లేదు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గత గుర్తింపు కార్మిక సంఘాలు సింగరేణి కార్మిక వర్గానికి ఎన్నో హక్కుల పోగొట్టిన జాతీయ కార్మిక సంఘాలకు ఓటు అడిగే హక్కు లేదని టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి అన్నారు. ఓసిపి 3 కృషి భవన్‌లో ఆర్జీ 2 యూనియన్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ సింగరేణిలో వేగవంతం అమలు జరిగి ఎన్నో గనులు, డిపార్ట్‌మెంట్‌లు మూత పడటం జరిగిందని, 65వేలకు పైగా సింగరేణి కార్మిక వర్గం జాతీయ కార్మిక సంఘాల హయాంలోనే తగ్గించి వేయబడ్డారని, కార్మికులను తగ్గించడానికి 9వేల మందిని డిస్మిస్ చేయించారని, 18వేల మంది కార్మికులను గోల్డెన్ హాండ్ షేక్ పేరు మీద తొలగించిన విషయం వాస్తవం కాదా అని అన్నారు. కోల్ ఇండియాలో లేని 18 రకాల హక్కులను సింగరేణి కార్మిక వర్గానికి ఇచ్చిన చరిత్ర టిబిజికెఎస్‌దేని అన్నారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో టిబిజికెఎస్‌ను బాణం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చెరుకు ప్రభాకర్ రెడ్డి, కర్క శ్రీనివాస్, అటుకుల రవీందర్ రెడ్డి, ఆవునూరి రాజేశం, తోకల సమ్మయ్య, బుద్దుల నరసయ్య, కూర తిరుపతి, శ్రీణాథ్, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, హమీద్, శేఖర్, మహిపతి రమేష్, చంద్రమౌళి, రాజమౌళి, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులున్నారు.

# అనుభవం ఉన్న కార్మిక నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉంది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి సంస్థకు మళ్లీ పూర్వ వైభవం రావాలన్న, కార్మికుల హక్కులు కాపాడాలన్న అనుభవం ఉన్న నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీలు లక్ష్మిపతి గౌడ్, అక్రం అన్నారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో గురువారం ఆర్జీ 2 యూనియన్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువ కార్మికులు ఇతర పార్టీల విష ప్రచారాలు నమ్మవద్దని, గతంలో కెసిఆర్ తప్పుడు వాగ్దానాలు చేసి గెలిచాడని, తరువాత పార్లమెంట్‌లో ప్రైవేటీకరణకు మద్ధతు ఇవ్వడం, మారు పేర్లపై ఊసే లేదని, ప్రశ్నిస్తే గృహ నిర్భందాలు ఎదుర్కొన్నామని అన్నారు. మోసపూరిత పార్టీల పట్ల యువ కార్మికులు విజ్ఞత ప్రదర్శించాలని కోరారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి ఆశీస్సులతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నేతృత్వంలో యూనియన్ బలోపేతంగా ఉందని, ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టియుసిని గడియారం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎట్టం క్రిష్ణ, లింగమూర్తి, ప్రభాకర్ గౌడ్, శంకర్ నాయక్, మార్కండేయ, మారెల్లి రాజిరెడ్డి, దశరథం గౌడ్, అబ్బుటి రాజిరెడ్డి తదితరులున్నారు.

## శాసన సభాపతికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ శాసన సభా పతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అభినందనలు తెలిపారు. శాసన సభ సంప్రదాయాలు, ప్రజాస్వామిక విలువలు పరిడవిల్లాలని, అర్ధవంతమైన చర్చల తో శాసన సభ గౌరవం ఇనుమడించాలని ఆయన ఈ సందర్భంగా ఆశించారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి ప్రతిష్ఠ మహోత్సవం మారువేడుక పురస్కరించుకుని ఆలయంలో సుహాసిని సామూహిక కుంకుమార్చన గురువారం వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్దలతో అమ్మవారి కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కుంకుమార్చన అనంతరం అమ్మవారికి మంగళహారతులు సమర్పించారు. ఆలయ నిర్మాణ కమిటి నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్ మాట్లాడుతూ జన్మనిచ్చిన దైవాన్ని, తల్లితండ్రులను విస్మరించకుండా మానవ జన్మ సార్ధకతకు దైవానుగ్రహానికి సదా భక్తి పూర్వకంగా నిత్యము ఇలాంటి దైవ కార్యక్రమాలలో పాల్గొని తరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్ధసారధి శర్మలతో పాటు పలువురు భక్తులు మహిళలు పాల్గొన్నారు.



## వరల్డ్ స్కిల్ కాంపిటీషన్‌లో పాల్గొనేందుకు 20లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

వరల్డ్ స్కిల్ కాంపిటీషన్‌లో పాల్గొనేందుకు ఈ నెల 20లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వరల్డ్ స్కిల్ కాంపిటీషన్ 2024 ఫ్రాన్స్‌లో నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని, ఈ పోటీలు జిల్లా, రాష్ట్ర, ప్రీ నేషనల్, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో నిర్వహించబడుతాయని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దాదాపు 50కి పైగా నైపుణ్యాలలో పోటీ పడవచ్చుని, ఆటో బాడీ రిపేర్, ఆటో ముబైల్ టెక్నాలజీ, బేకరి, బ్యూటీ థెరపి, సిఎన్‌సి మిల్లింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, గ్రాఫిక్ డిజైన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఐటి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఫర్ బిజినెస్ జాయినరీ మొదలైన నైపుణ్యాలలో పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వరల్డ్ స్కిల్ కాంపిటీషన్ 2024లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులందరూ స్కిల్ ఇండియా డిజిటల్ అనే వెబ్‌సైట్‌లో ఈ నెల 20లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## టీఎన్జీవోస్ గోవిందరావుపేట యూనిట్ అధ్యక్షుడిగా కిశోర్ కుమార్

ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :



టీఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి పోలు రాజు ఆధ్వర్యంలో గోవి ందరావుపేట యూనిట్ ఎన్నిక గురువారం నిర్వహించడం జరిగింది. అధ్యక్షుడిగా పాయం కిశోర్ కుమార్, కార్య దర్శిగా పిట్టల రవి, కోశాధికారిగా ఎంబూరి వెంకట్ రావు, వైస్ ప్రసిడెంట్ ఎస్. రాజేందర్, ఏజెంట్ సెక్రటరీ జి. శిరీషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. రాహుల్, పబ్లిసిటీ సెక్రటరీ సుధాకర్, ఈసీ సభ్యులు ఎండీ. అజిత్, ఉద్యోగస్తులను యూనిట్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. టిఎన్జీవోస్ యూనియన్ అసోసియన్ అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, కోశాధికారి భూక్య లాలు నాయక్, ములుగు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం. చైతన్య, ప్రదీప్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా ఎన్నికల అధికారిగా భూక్య లాలు నాయక్ వ్యవహరించారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు..

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన నర్మేట క్రాంతి కుమార్, గూడూరు నుండి హన్మకొండ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కోతి అడ్డు రావడంతో ప్రమాదం జరిగింది. బైక్ పై నుండి పడిన క్రాంతి కుమార్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. అంబులెన్స్ కు ఫోన్ చేసిన సరైన సమయంలో రాకపోవడంతో అటు వైపుగా వెళ్తున్న బైరి నరేష్ అతని వెహికిల్ లో కమలాపూర్ ఆసుపత్రికి తరలించారు.కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు. వారి సూచన మేరకు 108 అంబులెన్స్ ద్వారా క్రాంతి కుమార్ ని హన్మకొండకు తరలించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త బైరి నరేష్ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో 30 పడకల ఆసుపత్రి ఇది, గత ప్రభుత్వాలు ఆసుపత్రి బిల్డింగులు మాత్రమే నిర్మించారు. అందులో వైద్యులను నియమించడంలో విఫలమయ్యెన్నారని విమర్శించారు. ఒక పేషెంట్ ఆక్సిడెంట్ అయి ఆసుపత్రికి వస్తే ఒక అరగంట కూడా ఆపలేని పరిస్థితి ఆ ఆసుపత్రిలో నెలకొన్నది. పెయిన్ కిల్లర్, ఒక ఇంజక్షన్ ఇచ్చి పెద్ద ఆసుపత్రికి డాక్టర్లు తీసుకెళ్ళమంటున్నారని, అటువంటప్పుడు ఇంత పెద్ద ఆసుపత్రి కట్టడం ఎందుకు...? పేరుకే 30 పడకల ఆసుపత్రిగా మిగిలిపోవాలా...!! పేషెంట్ కి సరైన రోగ నివారణ చర్యలు తీసుకోలేనప్పుడు కేవలం మందు బిళ్ళలు ఇచ్చి పంపే ఆసుపత్రి గానే మిగిలిపోవాలా అని అన్నారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం పూర్తిస్థాయి వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైనా వైద్యం, ఉచిత వైద్యం అందేలా చూడాలని కోరారు.

## సిరిసిల్లలో దారుణం

**- భూ తగాదాల్లో యువకుని దారుణ హత్య**

**- గొడ్డలితో దాడి, పరారీలో నిందితుడు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



భూతగాదాల్లో యువ కుడు దారుణ హత్యకు గురైన ఘటన జిల్లాలోని తంగళ్ళపల్లి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని నర్సింహు లపల్లె గ్రామానికి చెందిన ద్యాగ రాకేష్‌కు వరుసకు అన్న అయ్యే ద్యాగ తిరుపతికి చాలా రోజులుగా ఓ భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. గురువారం పొలం పనులు చేస్తున్న రాకేష్‌పై తిరుపతి తలపై గొడ్డలితో బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అనంతరం నిందితుడు ఘటన స్థలం నుంచి పరారయ్యాడు. స్థానికులు ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గం మధ్యలో రాకేష్ (24) మృతి చెందాడు. చాలా కాలం నుంచి ఇరువురి మధ్య భూ తగాదాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రికి తరలించారు.

# ఆటో యూనియన్ డ్రైవర్ల రాస్తారోకో,ధర్నా



**జూలపల్లి,ప్రభాతవార్త :** ఆటో యూనియన్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి, ఆటోడ్రైవర్లకు జీవనభృతి చెల్లించాలి,బిజెపి సీనియర్ నేత అమరగాని ప్రదీప్‌కుమార ఆటో డ్రైవర్ల పొట్టగొడుతున్న మహిళలకు ఉచిత బస్ పథకాన్ని సమీక్షించి ఆటో కార్మికులకు ఆదుకునేందుకు నెలకు పదిహేను వేల రూపాయల జీవన భృతి చెల్లించాలని బిజెపి సీనియర్ నేత అమరగాని ప్రదీప్ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహాలక్ష్మీ పథకాన్ని రద్దు చేసి ఆటోవాలాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బస్‌స్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించగా వారికి బిజెపి నేత ప్రదీప్ కుమార్ సంఘీభావం ప్రకటించి వారితో పాటు రోడ్డుపై కూర్చున్నారు. పోలీసులు వచ్చి ఆందోళన విరమింప చేయగా అనంతరం ఆటోడ్రైవర్లతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని గంటపాటు బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని ఎమ్మార్వో బసీరుద్దీన్‌కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్ పథకం రెక్కాడితే గాని డొక్కాడని ఆటోడ్రైవర్ల పాలిట శాపంగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రణాళిక లేకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు వారిపై ఆధారపడిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఇప్పటికైనా మానవతా దృక్పథంతో ప్రభుత్వం ఆలోచించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నెలకు 25వేల చొప్పున ఆటో డ్రైవర్లకు జీవనభృతి చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ఆటో డ్రైవర్లకి ఆత్మహత్యలే శరణ్యమని వారి ఉసురుపోసుకోవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మద్దెల నరేష్, యూనియన్ నాయకులు వొల్లజి మహేందర్, ఉయ్యాల వెంకటేష్,ప్రభాకర్,ఎండి తాజోద్దీన్, సాయి,ఎండి ఆయూబ్, మల్లేశం, మహేందర్,పెద్ద ఎత్తున డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పార్లమెంట్‌పై దుండగుల దాడి హేయమైనచర్య..

### పారునంది జలపతి

**తిమ్మాపూర్ ,ప్రభాతవార్త:** పార్లమెంట్ సమావేశాలు సమావేశాలుజరుగుతున్న సమయంలో కొందరు దుండగులు పార్లమెంట్ భవనంలోనికి చొచ్చుకొని వెళ్లి టియర్ గ్యాస్ ను వదిలి నానా అంగామ సృష్టించడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పారునంది జలపతి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 పార్లమెంట్ పై జరిగిన దాడిలో కొంతమంది భద్రతా సిబ్బంది మరణించారని,మళ్లీ 22 సంవత్సరాలకు అదేరోజున దాడి జరుగడం హేయమై చర్యఅన్నారు ఈ ఘటనకు కారణమైన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు..

## వీర హనుమాన్ దేవాలయం నిర్మాణానికి భూమి పూజ

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండల కేంద్రంలో ఉన్న పురాతన వీర హనుమాన్ దేవాలయం శిథిలా వ్యవస్థలో ఉండగా గురువారం పునర్నిర్మాణానికి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య భూమి పూజ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంగల్ దాస్ రాజమౌళి మాట్లాడుతూ పురాతన దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. నిర్మాణానికి దాతలు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బూర్ల సింధుజ,బూర్ల వెంకట సత్యం సతీసమేతంగా,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే సమ్మె కొనసాగిస్తామని తపాలా శాఖ ఉద్యోగులు స్పష్టం చేశారు.డిమాండ్లు పరిష్కరించాలంటూ వారు చేపట్టిన సమ్మె గురువారం సైతం కొనసాగించారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్,రాజ్ మహమ్మద్, జావీద్, ఆలీ, శివ, సంతోష్, అజయ్, చందు, కలీం, ఆమని పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల నిరసన



**రాయికల్, ప్రభాతవార్త** తపాలా ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సబ్ పోస్ట్ ఆఫీస్ ముందు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా శాఖలోని గ్రామీణ డాక్ సేవక్‌లకు 7వ వేతన సవరణ సంఘంలో ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలుకు నోచుకోలేదని, ఉద్యోగులకు 1, 24, 36సంవత్సరాలకు ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాల్సి ఉందన్నారు. కమలేష్ చంద్ర తీర్పు ఇచ్చి 7సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ నోచుకోలేదని ఇకనైనా సవరణ సంఘం ఇచ్చి హామీలు అమలు చేయాలని కోరారు. 8వ వేతన సవరణ సంఘం కూడా వేసి మా జీతాలను సవరించాలని, గ్రామీణ డాక్ సేవకులు గత నలభై సంవవరలు పంచేసి వట్టి చేతులతో ఇంటికి పోవాల్సిన దౌర్భాగ్యం ఉందన్నారు. రిటైర్మెంట్ సమయంలో కనీసం రూ. 10లక్షలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెంగలి గంగాధర్, పోతవేని లింగం, అన్వర్, శంకర్‌నాయక్, విక్రమ్‌నాయక్, కిషన్, చక్రపాణి, వనితరాణి, అహమద్, బుచ్చన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మల్యాల రాకేష్



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి 69వ జాతీయ మహా సభలు ఢిల్లీలో జరిగిన సందర్భంగా 07 తేదినా జరిగిన ఎబివిపి తెలంగాణ 42వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మల్యాల రాకేష్ ఎన్నుకోబడ్డాడు. డిసెంబర్ 7-10 తేది వరకు ఢిల్లీలో జరుగుతున్నటువంటి జాతీయ మహాసభలలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరిగింది.దానిలో భాగంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా రాష్ట్ర కమిటీలోకి కరీంనగర్ జిల్లా నుంచి జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ మల్యాల గ్రామానికి చెందిన మల్యాల రాకేష్‌ను రాష్ట్రసంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు.వీరు గతంలో కరీంనగర్ నగర కార్యదర్శి,రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా వివిధ బాధ్యతల్లో పనిచేశారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రసంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించబోతున్న సందర్భంగా రాష్ట్ర కార్యవర్గంలో మల్యాల గ్రామానికి అవకాశం కల్పించినందుకు రాకేష్ హర్షం వ్యక్తం చేశారు.తనపై నమ్మకంతో రాష్ట్రసంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్రశాఖకు,పెద్దలకు,విద్యార్థి పరిషత్ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రాబోవు రోజుల్లో అనేక రకాల విద్యారంగా,సామాజిక సమస్యల పట్ల నిరంతరం స్పందిస్తూ విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ,వివిధ రకాల కార్యక్రమాలతో విద్యార్థి పరిషత్ పనిని బలోపేతం చేస్తానని తెలియజేశారు.

## బూతు స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రోజున ఓటర్ల జాబితా సవరణ-2024 గురించి జూలపల్లి మండల బూత్ స్థాయి అధికారులతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బషీరుద్దీన్ మాట్లాడుతూ తేది 01.01.2024 వరకు 18 సంవత్సరాలు నిండే వారందరిని ఓటరు జాబితాలో నమోదు చేయించాలని,ప్రస్తుత ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే సవరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సంపత్ కుమార్,సదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన శ్రీలక్ష్మి నరసింహ గార్డెన్ ధర్మపురిలో శుక్రవారం నిర్వహించే నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసి,పార్టీ భవిష్యత్ కార్యచరణను,నిర్దేశించనున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.కావున ఇట్టి కార్యక్రమానికి ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా బిఆర్ఎస్‌పార్టీ ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్ కోరారు.

# యాచకులకు దుప్పట్ల పంపిణీ

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** జగిత్యాల షిరిడి సాయిబాబా ఆలయ కార్యదర్శి,సామాజిక సేవకులు ఎలుగందుల సత్యనారాయణ స్థానిక షిరిడి సాయిబాబా ఆలయం దగ్గర యాచిస్తున్న యాచకులకు చలికాలం కప్పుకోవడానికి 50 మంది యాచకులకు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాగుల కిషన్‌గౌడ్,కళాశ్రీ అధినేత గుండేటి రాజు,ఎలుగందుల రవి తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం

నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త
పట్టణంలోని ఎంయుపీఎస్ బొందబడి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శాంతికుమార్ అధ్యక్షతన స్వేచ్ఛశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 75వ ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో పాల్గొనిన సంస్థ అధ్యక్షురాలు మైస వసంత మాట్లాడుతూ ఒక మనిషి హూందాగా గౌరవప్రదంగా ఆర్థికంగా సామాజికంగా కుల, మత, జాతి లింగ బేధాలకు అతీతంగా అద్భుతంగా తన జీవితాన్ని కొనసాగించడమే మానవ హక్కు అని అన్నారు. 1948 డిసెంబర్ 10కి పూర్వం ప్రపంచంలో స్వేచ్ఛ స్వతంత్రాలు లేక జీవించే హక్కు లేక వెట్టి చాకిరితో బానిసల్లగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లేక జీవచ్చవాలుగా భయంతో బతికే వాళ్లు. డిసెంబర్ 10 ఐక్యరాజ్యసమితిలో మానవ హక్కులను



ఏర్పరిచి తర్వాత ప్రతి మనిషికి నిర్భంగా బతికే రోజులు వచ్చాయి. మానవ హక్కులతో మానవుడు ఉండగా నిర్భంగా బ్రతుకుతున్నాడు. తర్వాత భారత రాజ్యాంగం ద్వారా అన్ని రకాల హక్కులను పొందగలిగాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయంకృషి సంస్థ అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ అధ్యక్షులు కోట డేవిడ్, ఉపాధ్యాయులు కూచన శ్రీనివాస్, శ్యామ్‌కుమారస్వామి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త
నర్సంపేట మున్సిపాలిటి 19వ వార్డుకు చెందిన కీ.శే కొలువుల రాంబాబు కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి గురువారం మృతిచెందనగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటి ఫ్లోర్లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు పుల్లూరి రవి, మేరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, అధికార ప్రతినిధి గంటి ప్రకాష్, పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీ, కొలువుల వెంకటేశ్వర్లు, దూడల సాంబయ్య, కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ, గొర్రె రవీన్, 5వ డివిజన్ అధ్యక్షులు పొన్నం నర్సింహారెడ్డి, 8వ డివిజన్ అధ్యక్షుడు గిరగాని రమేష్, 14వ డివిజన్ అధ్యక్షుడు డిష్‌బాబా, 23వ డివిజన్ అధ్యక్షుడు పెద్దపల్లి శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజుకు చేరిన తపాలా జిడియస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త
నర్సంపేట పోస్ట్ ఆఫీసులో తపాలా జిడియస్ ఉద్యోగుల నిరవధికసమ్మె 3వ రోజుకు చేరింది. ఈ సమ్మెను ఉద్దేశించి ఏఐజీడీఎస్‌యూ యూనియన్ మాజీ అధ్యక్షుడు ఎండీ పాబుద్దిన్ మాట్లాడుతూ మా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పట్ల కేంద్రం మొండి వైఖరి ప్రదర్శిస్తుందని, జిడియస్‌లకు సివిల్ సర్వంట్ హోదా కల్పించాలని, పెన్షన్ అమలు చేయాలని, కుటుంబ



సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని, గ్రాట్యూటి 5లక్షలకు పెంచాలని, సీనియర్స్‌కి ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని ఇన్సెంటివ్ పద్దతి రద్దుచేయాలని టార్కెట్ రూపంలో వేదింపులు ఆపాలని, 8గంటల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో పోస్టల్ జిడియస్ ఉద్యోగు అశోక్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, యాదగిరి, రాజశేఖర్, రత్నాకర్, సతీష్, చంద్ర, కల్పన, అనూష, అఫ్రోజ్, పవన్, కృష్ణ, కిషోర్ ప్రభాస్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



నెక్కొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త
నెక్కొండ పట్టణ కేంద్రంలో రామాలయం బీసీ కాలనీకి చెందిన మహ్మద్ అమీనోద్దిన్ భార్య మైరున్‌బి అనారోగ్యంతో మృతిచెందగా సర్పంచ్ యమున రంజిత్‌రెడ్డి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ప్రభాకర్‌రావు, కాలనీవాసులు, ప్రకాష్, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో ఘనంగా వికలాంగుల దినోత్సవం

నెక్కొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త
అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో వికలాంగుల సమస్య మండల



అధ్యక్షురాలు పొన్నాల విజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఏపియం శ్రీనివాస్ విశిష్ట అతిథులుగా జిల్లా శ్రీనిధి రిజినల్ సైదిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులు వివిధ రంగాల్లో ఆత్మస్థయిర్యంతో ముందుకు నడవాలని ఏపీయం వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, పడాల శ్రీలత, కోర్వల రమాదేవి, జిల్లా రజిత, అనంతల వీరేష్, గారే శ్యాంప్రసాద్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీని పరామర్శించిన తక్కళ్లపెల్లి రవీందర్‌రావు

నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త



నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్ తండ్రి కీ.శే.పుప్పాల నారాయణ అనారోగ్యంతో మరణించగా వారిని స్వగృహానికి వెళ్లి ఏసిపి తిరుమల్‌ని వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, మహేశ్వరం సర్పంచ్ మాడుగుల నిరంజన్‌రెడ్డి, నాయకులు వడాల శ్రీనివాస్‌రెడ్డి, పరిటాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రీనివాస్

చెన్నారావుపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త



చెన్నారావుపేట నూతన ఎస్ఐగా ఐ శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన తోట మహేందర్ వరం గల్ పోలీస్ కమీషనరేట్‌కు బదిలీ అయ్యారు. అతని స్థానంలో ఏఆర్.ఎస్ఐ శ్రీనివాస్, నియామకం కావడంతో విధు ల్లో చేరి బాధ్యతలు చేపట్టారు. అలాగే పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అలాగే నూతన ఎస్ఐ శ్రీనివాస్ పోలీస్టేషన్‌లో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి శాంతి భద్రతలు నియంత్రణ వంటి పలు విషయాలపైన సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# నల్ల రిబ్బన్లు ధరించి జిడిఎస్ ఉద్యోగుల నిరసన

కొత్తగూడ డిసెంబర్ 14 ప్రభాతవార్త



గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి మూడోవ రోజుకు చేరింది. ఈమేరకు కొత్తగూడ సబ్‌పోస్టాఫీస్ పరిధిలోని కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన జిడిఎస్ ఉద్యోగులు గురువారం తమ నోటికి నల్ల రిబ్బన్లు ధరించి మౌన వ్రతంతో నిరసన వ్యక్తం చేసారు. కొత్తగూడ సబ్ పోస్టాఫీస్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మెశిబిరంలో కొనసాగుతున్న సమ్మెను ఉద్దేశించి జిడిఎస్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి మండలాల అధ్యక్షుడు దుర్గం శిరీష్‌కుమార్ మాట్లాడుతూ జిడిఎస్ ఉద్యోగులు 4 గంటల సమయం పేరుతో రోజులో 8 నుండి 10 గంటల విధులు నిర్వహించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిడిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని, సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. లక్ష్మీనారాయణ, రవికుమార్, నర్సింహరావు,రాహుల్, సాయిచరణ్, ప్రభాస్ తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# హాట్ టాపిక్‌గా మారిన అక్రమ ఇసుక దందా

## ఏకంగా పోలీస్‌స్టేషన్ కార్యాలయంలోనే పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఓ అధికార పార్టీకి చెందిన నాయకుడు సోషల్ మీడియా వేదికగా ప్రచారం



మల్లాపూర్ మండలంలో అక్రమ ఇసుక రవాణా

మల్లాపూర్ - ప్రభాతవార్త : దందా ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. గత ఐదు రోజుల క్రితం మండలంలోని చిట్టాపూర్ గ్రామ శివారులో అక్రమంగా చేస్తున్నారని పక్కా సమాచారంతో స్థానిక ఎస్సై నవీన్ కుమార్ సిబ్బందితో కలిసి అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఇదంతా గమనించిన ఓ ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ చాకచక్యంగా పోలీసుల కన్నుగప్పి ఒక ట్రాక్టర్‌ను అక్కడి నుండి తప్పించి తీసుకపోయాడు. మిగిలిన మూడు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ తరలించి చట్టపరమైన చర్యలను తీసుకున్నారు. ఈ వ్యవహారం అంతా బాగానే ఉన్నప్పటికి సంబంధితా ట్రాక్టర్ల యాజమాని మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఓ కానిస్టేబులుపై దురుసుగా మాట్లాడటంతో పాటు...నేను తలుచుకుంటే ఇక్కడి నుండి నిన్ను ట్రాన్స్ ఫర్ చేయిస్తానని బెదిరింపులకు పాల్పడ్డట్టు సమాచారం.

# మెట్‌పల్లి వార్త

# తెలంగాణ రాష్ట్రంలో మార్పు జరగాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున కోరుట్ల నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని గ్రామ పంచాయితీలలో సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోను ఏర్పాటు చేయాలని రైతు బంధులో కూడా రేవంత్‌రెడ్డి ఫోటోను పెట్టాలని ఈ పరిణామం తెలంగాణ రాష్ట్రమంతటా జరగాలని కోరుతూ మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయ అధికారికి మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా.బెజ్జా రపు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు ఇల్లెందు లరాజు, అడ్వకేట్ ఆఫీజ్, అందె మారుతి, సురేష్, రాంప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు పుస్తకాలు, పెన్నులతో వినూత్న సన్మానం



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గ స్థాయి విద్యా రంగ సమస్యలపై జరిగిన సమావేశంలో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, అర్థశాస్త్ర సహాయ ఆచార్యులు కె.వెంకయ్యలు గురువారం ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్‌కు సన్మానం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన విద్యాశాఖకు చెందిన ప్రిన్సిపాల్లు, ఆయా మండలాల విద్యా అధికారులు, హెచ్ఎంలు పాల్గొనగా... విద్యార్థుల సంఖ్య, బోధన సిబ్బంది ఖాళీలు వంటి అంశాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.కాగా ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అందించే నోట్‌బుక్‌లు, పెన్నులు, సహజంగా తయారు చేసిన బోకెను ఎమ్మెల్యేకు అందించి వినూత్నంగా అందించగా కోరుట్ల ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. నోట్ పుస్తకాలతో పాటు పెన్నులను ప్రదానం చేయడం వల్ల విద్యార్థులకు బాగా ఉపయోగపడుతాయని ఎమ్మెల్యే స్పష్టంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే సైబర్ క్రైమ్‌పై అవగాహన పెంచుకోవాలి

## మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్

మల్లాపూర్ - ప్రభాతవార్త : విద్యార్థి దశలోనే విద్యార్థులు సైబర్ క్రైమ్‌పై అవగాహన పెంచుకోవాలని మల్లాపూర్ ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. గురువారం మల్లాపూర్ మండలంలోని సాతారాం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం పాఠశాల హెచ్ఎం ఎన్.హరి అధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైమ్‌పై అవగాహన పెంచుకుని తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తులు పంపిన లింక్‌లను సోషల్ మీడియాలో ఓపెన్ చేయరాదని, ఎలాంటి అపరిచితుల నుండి ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అమోదించవద్దని, ఉచిత బహుమతులను అమోదించవద్దని, ఉచిత బహుమతులు అంటూ వచ్చే లింక్‌లను ఓపెన్ చేసి అత్యాశతో ఓటిపిలను పంపడం లాంటివి చేయరాదని తెలిపారు. తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మెన్ లత, ఉపాధ్యాయులు శేషగిరి, చంద్రప్రకాష్, అజీమ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డుపై మోరం వేసిన వ్యక్తులకు సన్మానం



మల్లాపూర్ - ప్రభాతవార్త : ప్రమాదకరంగా మారిన గొర్రెపల్లి-మల్లాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పక్కన గొర్రెపల్లి గ్రామానికి చెందిన కొడిమ్యాల రాజేందర్, చెదలు హరీష్ అనే వ్యక్తులు సొంత నిధులతో మోరం పోయించి రోడ్డును గురువారం చదును చేశారు. ఇట్టి పని చేసిన వారిని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, సభ్యులు రమేష్, మోర సతీష్, సంకీర్త్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బాల వికాస నీటి శుద్ధికరణ కేంద్రం ప్రారంభోత్సవం

## దాతకు ఘనంగా సన్మానం



ఓదెల, ప్రభాత వార్త: బాలవికాస నీటి శుద్ధికరణ కేంద్రం ను తన సొంత డబ్బులతో నిర్మించిన సంఘటన ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం రిటైర్డ్ టీచర్ కాసర్ల నరేందర్ రెడ్డి గ్రామం మీద ఉన్న మక్కువతో వారి సతీమణి, కీర్తిశేషులు కాసర్ల పూలమ్మ జ్ఞాపకార్థంగా తన సొంత డబ్బులు రూ. 4 లక్షలతో షెడ్డును నిర్మించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో వాటర్ ప్లాంట్ షెడ్ నిర్మాణ దాత నరదర్ రెడ్డికి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... ఊరి పై మమకారంతో, భార్య పై తనకున్న ప్రేమతో ప్రజలకు మంచినీటి కొరత తీర్చాలనే సంకల్పంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం మంచి పరిణామమని కొనియాడారు. నరేందర్ రెడ్డి గ్రామానికి ఇలానే మంచి పనులు చేసి ప్రజలకు అండగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, సీనియర్ మేనేజర్ కందుల ప్రతాప రెడ్డి, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ వై. బాల మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, అంబాల కొమురయ్య, వాటర్ ప్లాంట్ చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, వార్డు సభ్యులు, వాటర్ ప్లాంట్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన వరిధాన్యం.. కుప్ప రైతుపై కేసు నమోదు



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : మహారాష్ట్రకు చెందిన భువనె శివాజీ సంజయ్(27) నాందేడ్ జిల్లా మంగురు గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై ఉమాసాగర్ గురువారం తెలిపారు. మృతుడు గత కొన్ని సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం వేములకుర్తి గ్రామానికి వచ్చి స్థిరపడగా బుధవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై బర్దిపూర్ గ్రామం వెళ్ళి తిరిగి వస్తుండగా గ్రామ శివారులో గల పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డుపై బాస చిన్నమల్లయ్య తన వడ్ల కుప్ప పోసి వాటిపై నల్ల కవర్ కప్పడం వల్ల రాత్రిపూట సరిగా కనిపించక మోటార్ సైకిల్ వడ్ల కుప్ప ఎక్కి అదుపు తప్పి కింద పడిపోగా అక్కడికక్కడే శివాజీ సంజయ్ మృతి చెందాడు. మృతుని భార్య భువనే సోని ఫిర్యాదు మేరకు బాస చిన్నమల్లయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన జగిత్యాల బిసి సంక్షేమ సంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కరీంనగర్‌లో కలిసి శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు,ఈ సందర్భంగా బిసిల సంక్షేమం,అభివృద్ధి కొరకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు.విద్యార్థుల ఫీజు రియింబర్స్మెంట్,బిసిల న్యాయమైన డిమాండ్లను కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వెంటనే నెరవేర్చాలి.ఇటు రాష్ట్రంలో అటు దేశంలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు డిమాండ్లను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని పార్లమెంట్‌లో బిసిల బిల్లు ప్రవేశపెట్టి,బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి.బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి.కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలి.జనగణనలో బిసిల కులగణన చేయాలి.బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలి.అద్దె భవనాల్లో నడుస్తున్న బిసి వసతి గృహాలకు పక్కా భవనాలను కట్టించాలి.నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు 50 శాతం ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్,జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బండారి వెంకటేశ్వర్లు,బిసి నాయకులు పాల్గొన్నారు.



# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

- పలు జిల్లాలో 61 కేసులు
- జిల్లాలో రెండు కేసుల నమోదు
- సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 14, ప్రభాతవార్త ః

రాష్ట్రంలో పలు దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ ఉపేందర్ తెలిపారు. గురువారం సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మర్రిపెల్లి గ్రామానికి చెందిన మడక నర్సయ్య (40) అనే దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. నర్సయ్య చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేందుకు దొంగతనాలను ఎంచుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో దొంగతనాలు చేసి పలు కేసులల్లో జైలు జీవితం కూడ గడిపినట్లు తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్‌లలో నర్సయ్యపై 61 దొంగతనాల కేసులు నమోదు అయినట్లు వివరించారు. పలు కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినప్పటికి తిరిగి దొంగతనాలకు నర్సయ్య పాల్పడడంతో పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపించడం జరిగిందన్నారు. నర్సయ్య గత ఫిబ్రవరి మాసంలో భయటకు వచ్చి మళ్ళీ అక్టోబర్‌లో జిల్లాలోని తంగళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో పెద్దమ్మ గుడిలో, ఆ తరువాత నవంబర్ నెలలో కాకతీయ యూనివర్సీటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతగట్టులోని ఎల్లమ్మ ఆలయంలో, మహబూబ్‌నగర్‌లోని మెట్టుగడ్డ ఏరియాలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగతనాలు చేశాడని తెలిపారు. మూడు రోజుల క్రితం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దబోనాల బైపాస్ రోడ్డు పక్కన ఉన్న చినన హోటల్‌లో కూడ డబుబలు దొంగతనం చేయగా బైరిగిరి సురేష్ అనే వ్యక్తి పిర్యాదు చేశాడని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దొంగను పట్టుకునేందుకు ఒక బృందం ఏర్పాటు చేశామని తెలిపారు. పట్టణ బైపాస్ రోడ్డులో నర్సింగ్ కాలేజీ వద్ద నుంచి వెలుతుండగా అనుమానంతో పట్టుకోగా పై దొంగతనాల కేసులో అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చడం జరిగిందని సిఐ ఉపేందర్ తెలిపారు. నిందితుని నుంచి ఒక ఐరన్ రాడ్, ఐదు వందల రూపాయలను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.



## రాజన్న సిరిసిల్ల వార్త

## ఉమ్మడి జిల్లా ఖోఖో పోటీలకు విద్యార్థుల ఎంపిక

కోనరావుపేట,ప్రభాతవార్త



కరీంనగర్ ఉమ్మడి జిల్లా అండర్-14 ఖోఖో విభాగానికి విద్యార్థులకు ఎంపీక చేసినట్లు పీఈటీ మొహియుద్దీన్ తెలిపారు. కోనరావుపేట మండలం ధర్మారం పాఠశాలలోని 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ పాఠశాలలో ఈ నెల 15న నిర్వహించే అండర్-14 విభాగంలో ఎస్‌జీఎఫ్ ఖోఖో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో విద్యార్థులు జె.ప్రశాంత్,వి.ఈశ్వర్,శివ సాయి,గణేష్, తేజశ్వనీ, కావ్య, రుచితలు పాల్గొంటారి ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల హెచ్‌ఎం మురళినాయక్ అభినందించారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ సంజయ్ నగర్‌లో రైల్వే ట్రాక్ పక్కన గల ఓపెన్ నాలా నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ ప్రారంభించారు. పట్టణ ప్రగతి నిధుల నుంచి 10లక్షల రూపాయలతో గురువారం పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఓపెన్ నాలా వల్ల సుమారు 30 సంవత్సరాల నుంచి ఇక్కడ ప్రజలు ఈగలు, దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో కార్పొరేటర్‌గా ప్రత్యేక చొరవ తీసుకొని కౌన్సెల్‌లో ప్రతిపాదించి, కమీషనర్, మేయర్ సహకారంతో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించినట్లు, అనంతరం సిసి రోడ్డు వేయించడం జరుగుతుందని, ఈ పనుల వల్ల 2ఎ మోరీ నుంచి 5వ ఇంక్లయిన్ మోరీ వరకు రింగ్ రోడ్డుగా ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బస్తీ పెద్దలు ఈర్ల ఓదెలు, కేసారపు రాయపోశం, అడ్డూరి దుర్గయ్య, రత్న సారయ్య, ఈర్ల అమృతమ్మ, కండె రాజేశ్వరీ, శ్రీకాంత్ తదితరులున్నారు.

## రైఫిల్ షూటింగ్ ఎంపిక పోటీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఎస్‌జిఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైఫిల్ షూటింగ్ పోటీలను పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి గురువారం ప్రారంభించారు. ఈ నెల 16 నుంచి 17 వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని సెంట్రల్ యూనివర్శిటీ షూటింగ్ రేంజ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల రైఫల్ షూటింగ్ ఎంపిక పోటీలకు పంపేందుకు గాను జిల్లా జట్టు ఎంపిక పోటీలు స్థానిక బాలుర జడ్జి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీల్లోస్థానిక ఎంఈవో సురేంద్ర కుమార్ తదితరులున్నారు.



## కార్మిక వాడలలో రామగుండం ఎమ్మెల్యే సతీమణి

- గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఆత్మీయ సమావేశాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని పలు డివిజన్లలో గల కార్మిక వాడల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సతీమణి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె కార్మిక కుటుంబాలను కలుసు కున్నారు. రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌ను ఈ సారి జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించినందుకు ఆయన ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ, ఏ సమస్య ఉన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను సంప్రదించాలని, ఆయన సమస్య తప్పకుండా పరిష్కరిస్తారని వారికి హామీ ఇచ్చారు.

## బిఆర్ఎస్ సమావేశానికి తరలిన మండల నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.

వేములవాడ నియోజక వర్గ కేంద్రంలో గురువారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశానికి చందుర్తి మండలం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. సాధారణ ఎన్నికల్లో జరిగిన ఓటమిపై గ్రామాల వారీగా సమీక్షించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావుతోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ గైర్హాజరయ్యారు.



## బాలికల హక్కులు బాధ్యతలపై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బాలికల హక్కులు బాధ్యతలపై గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి ఆధ్వర్యంలో పాఠశాలలో బాలికల సాధికారత క్లబ్‌ను ఏర్పాటు చేశారు. బాలికల హక్కులను భంగం కల్గినప్పుడు ఇంట్లో, భయట, పాఠశాలలో కాని ఏలాంటి సందర్భాల్లోనైన బాలికల హక్కులను భంగం కల్గినప్పుడు కుటుంబంలోని తల్లికి కాని, తనకు రక్షణ కల్పిస్తారని నమ్ముకున్న వారికి, ఉపాధ్యాయులు లేదా పోలీస్‌స్టేషన్‌కు కాని టోల్ ఫ్రీ నంబర్లయిన 100, 1098, 181లకు ఫోన్ చేయాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలికల సాధికరత క్లబ్ సభ్యుల ద్వారా గాని సమస్యను తెలియచేసి పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శ్వేతకుమారి, వైస్ ఛైర్మన్ రేణుక, ఎఎస్సై ప్రభాకర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతి, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లతో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు

గంగారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మండలానికి చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు రాష్ట్ర పంచాయత్‌రాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీతక్క రాష్ట్ర మంత్రి గా గురువారం భాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా హైదరాబాద్ తరలివెళ్లిన నాయకులు క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి ఈసం రమసురేష్, పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంక టేశ్వర్లు, సర్పంచ్‌లు చింత సారక్క, చుంచ వెంకటలక్ష్మి, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఈటలకు అచ్చిరాని.. ప్రభుత్వ క్యాంపు ఆఫీస్

**- అందులో అడుగుపెట్టడానికి వెనుకడుగు వేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్**






**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టిలో వేదాలు, పురాణాలు, జ్యోతిష్య శాస్త్రాలు, అన్ని మానవ జీవితాలతో మమేకమై ఉన్నాయి. భగవంతుడు ఉన్నాడని నమ్మినప్పుడు, వాస్తు శాస్త్రానికి కూడా ఆధునిక సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. అక్షరాల ఇక్కడ అదే జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రెండోవ సారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2018లో 119 నియోజకవర్గాలలో శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి యోగక్షేమాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి, నియోజకవర్గ కేంద్రాలలో ప్రభుత్వ క్యాంపు ఆఫీసులను నిర్మాణం చేపట్టింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ప్రభుత్వ క్యాంపు కార్యాలయాన్ని పట్టణానికి కిలో మీటర్ దూరంలో ఉన్న కేసీ క్యాంపు ఆవరణలో సర్వంగా సుందరంగా 2018లోనే అప్పటి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హోదాలో ఈటల రాజేందర్ క్యాంపు కార్యాలయం నిర్మింపజేసారు. 2019-20 చివరి అంకంలో ఈటల రాజేందర్ వేద బ్రాహ్మణుల సూచనలు, ఆయన వెంట ఉండే నమ్మకస్తుల సూచనలు తుంగలో తొక్కి తనదైన నాస్తిక భావాలతో ఆ క్యాంపు ఆఫీసులో అడుగుపెట్టారు. ఆనాటి నుండి ఈటల రాజేందర్‌కు ఆ క్యాంపు కార్యాలయం అచ్చిరాలేదని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు నేటికి కోడైకూస్తున్నారు. క్యాంపు కార్యాలయంలో వాస్తుదోషాలు ఉన్నట్లు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన వేద పండితులు ఆ రోజుల్లో పలు సూచనలు చేయడంతో ఇక్కడి బ్రాహ్మణులను విశ్వసించని ఈటల రాజేందర్, హైద్రాబాద్ నుండి బ్రాహ్మణ పండితులను తీసుకువచ్చి క్యాంపు కార్యాలయాన్ని నిశితంగా వారితో పరిశీలించారు. అక్కడి బ్రాహ్మణులు, ఇక్కడి హుజురాబాద్ బ్రాహ్మణులు చెప్పింది ఒకటే.. ఫలాన, ఫలాన మార్పులు, చేర్పులు చేసి, హోమాలు నిర్వహించి, శుభముహుర్తంలో అడుగుపెట్టాలని ఆనాడే వాస్తు పండితులు ఈటలకు వివరించినట్లు తెలిసింది. ఒకవేళ చేయక అందులో గృహప్రవేశం చేస్తే, రాజకీయ సంక్షోభాలు ఏర్పాడుతాయని, అడుగడుగున ఆటంకాలు ఏర్పడుతాయని చెప్పినప్పటికి వారి మాటలను ఈటల పెడచెవిన పెట్టడంతో 2021లో రాజకీయంగా ఈటల విషయంలో సంక్షోభం ఏర్పడింది. మంత్రి పదవి ఊడిపోయింది, బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు రావడం జరిగింది. ఆ వెంటనే ఇదే ప్రభుత్వ క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేసి, హుజురాబాద్ విద్యానగర్‌లో ఉన్న ఒక ప్రైవేట్ భవనంలోకి ఈటల మారాడు. ఆనాడు ప్రభుత్వంతో బిజెపి అభ్యర్థిగా పోరాటం చేసి, ఎన్ని శక్తులు అడ్డుపడ్డ 2021 అక్టోబర్ 30న గెలుపొందాడు. ఆ తదుపరి బిజెపి ఎమ్మెల్యేగా తిరిగి అదే క్యాంపు కార్యాలయంలో ఈటల రాజేందర్ అడుగు పెట్టి ఉత్తరం ద్వారం గేటు, తూర్పు ద్వారం గేటు మార్పులు, చేర్పులు చేసి, అదే ప్రభుత్వ క్యాంపు ఆఫీసు నుండి రెండున్నర సంవత్సరాల పాటు బిజెపి ఎమ్మెల్యేగా పాలన కొనసాగించినప్పటికి లోపట వాస్తు మార్పులు, చేర్పులు జరగకపోవడంతో అనేక రాజకీయ ఒడదుడుకులకు గురై, నిన్న



కాగ, మొన్న నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ ఈ కార్యాలయం నుండే ప్రచార పర్వం కార్యక్రమాలు కొనసాగించాడు. బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి విద్యానగర్‌లో 2021లో ఈటల రాజేందర్‌కు అచ్చొచ్చిన ప్రైవేట్ ఇంటిలో మకాం వేసి, కౌశిక్‌రెడ్డి చేసిన ప్రచారానికి నియోజకవర్గ నలుమూలాల నుండి అన్ని వర్గాల ప్రజలు ఆధారణ చూపారు. ఈటల రాజేందర్ బిజెపి అభ్యర్థిగా గెలుస్తున్నాడని, సర్వే సంస్థలన్ని ఏకదాటిగా చెప్పిన ఈటల రాజేందర్ ఓటమిపాలు కాగ, పాడి కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా 17వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో విజయదుందిబి మోగించాడు. ఈ ఇద్దరి అభ్యర్థుల విషయంలో వాస్తుశాస్త్రం కౌశిక్‌రెడ్డికి అచ్చిరాగ, క్యాంపు ఆఫీసులో ఉన్న ఈటల రాజేందర్‌కు అచ్చిరాలేదని నియోజకవర్గంలో చర్చోపచర్చలు జరుగుతున్నాయి. దీనికి తోడు కౌశిక్‌రెడ్డి బ్రాహ్మణుల సూచనల మేరకు హోమాలు, యాగాలు చేసి, బ్రాహ్మణులు చెప్పిన ముహుర్తంలో ప్రచారం ప్రారంభించాడు. ఈటల రాజేందర్ బ్రాహ్మణుల సూచనలు పాటించకపోవడం వల్లనే రాజయోగం కోల్పోయాడని బ్రాహ్మణులే చెబుతున్నారు.

**కాంప్యు ఆఫీసులో అడుగుపెట్టాలంటే.. ఎమ్మెల్యే కౌశిక్ జంకుతున్నాడు.. ?**

కోట్లాది రూపాయల వ్యయంతో హుజురాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు కార్యాలయం రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ప్రత్యేక తరహాలో ఉంది. నాలుగు రోజుల క్రితం ఆ క్యాంపు కార్యాలయంలోకి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ ప్రాంతానికి చెందిన ఒక వేద బ్రాహ్మణుడుని తీసుకువెళ్లి కార్యాలయాన్ని పరిశీలించినట్లు తెలిసింది. ఆ బ్రాహ్మణుడు కార్యాలయంలో కొన్ని దిక్కుల మార్పులు, మరికొన్ని దిక్కుల చేర్పులు చేయాలని, కౌశిక్‌రెడ్డికి, నియోజకవర్గ ప్రజలకు అచ్చొచ్చే రంగులను వెయ్యాలని, పలు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించాలని పండితులు సూచించినట్లు తెలిసింది. ఈ క్యాంపు కార్యాలయానికి అన్ని కార్యక్రమాలు పూర్తి చేయడానికి మరో 3-4 మాసాలు పడుతుందని తెలుస్తుంది. అచ్చిరాని ఈ క్యాంపు కార్యాలయంలో అడుగుపెట్టాలంటే ఎమ్మెల్యే కౌశిక్ వెనుకడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. ఏదిఎమైన ఎన్నికలు ఎప్పుడు వచ్చిన జమ్మికుంట మండలం నగరం ఆంజనేయస్వామి ఆలయంలో తొలిపూజలు, కమలాపూర్ మండలం గోపాలాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో తొలిపూజలు చేసే ఈటల రాజేందర్‌కు ఇక్కడ ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో వాస్తు మార్పు, చేర్పులకు బ్రాహ్మణులు చేసిన సూచనలు ఎందుకు పెడచెవిన పెట్టాడు.. అన్న అంశంపై నియోజకవర్గంలో ప్రజలు ఈటల ఆస్తికుడా...? లేక నాస్తికుడా...? అంటూ వారికి వారే ప్రశ్నించుకుంటున్నారు. ఏదిఎమైనప్పటికి ఈటల రాజేందర్‌కు హుజురాబాద్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయం నూరు శాతం అచ్చిరాలేదనే చెప్పకతప్పదు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో అన్ని విధాల కలిసి వచ్చి గురువారం హైద్రాబాద్‌లోని శాసనసభ ప్రాంగణంలో హుజురాబాద్ ఎమ్మెల్యేగా పాడి కౌశిక్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం దైవికమా..? నియోజకవర్గ ప్రజల ఆశీస్సులా...? ఆ రెండు కలిసివస్తేనే ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసాడు.

# గ్యాస్‌కు ఈకేవైసీ మంట.. కస్టమర్లకు తంట

**- గ్యాస్ కేంద్రం వద్ద రోజంతా పడిగాపులు - గ్యాస్, ఆధార్ లింక్‌కు తొందరేం లేదు**

**- చివరి తేది ప్రకటించని ప్రభుత్వం - పుకార్లను నమ్మొద్దని అధికారుల సూచన**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వంట గ్యాస్ కనెక్షన్లను త్వరగా అప్‌డేట్ చేసుకోవాలనే పుకార్లతో కస్టమర్లకు తంటాలు తప్పడం లేదు. రోజంతా గ్యాస్ ఏజెన్సీల వద్ద కస్టమర్లకు నిరీక్షణ తప్పడం లేదు. ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామనే హామీ ఇవ్వడంతో ఈకేవైసీ చేసుకోకపోతే గ్యాస్ సిలిండర్ పొందలేమని భయంతో ఏజెన్సీల వద్దకు కస్టమర్లు పరుగులు పెడుతున్నారు.ఈ నెల చివరి తారీఖ్ వరకే గడువు ఉందనే పుకార్లలతో కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. ఈకేవైసీ చేసుకోవాలనే జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఆయా ఏజెన్సీలు, అధికారులు చెబుతున్నప్పటికి, కస్టమర్లు పట్టించుకోవడం లేదు. దీంతో నిత్యం ఏజెన్సీల వద్ద పడిగాపులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో సర్వర్ డౌన్ అని వస్తున్నప్పటికి పొద్దంతా అక్కడే నిరీక్షిస్తున్నారు.ఆప్‌డెట్‌కు చివరి తారీఖ్ అంటూ ఏమి ఉండదనీ, చివరి కస్టమర్ వరకు ఈకేవైసీ చేసుకునే అవకాశం కల్పిస్తామని ఏజెన్సీ నిర్వహకులు చెబుతున్నారు. కొత్త ప్రభుత్వం రాకముందు నుంచి ఈ కేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు రూ.200లు తగ్గించిన తర్వాతనే ఈప్రక్రియ ప్రారంభిస్తున్నారు. గ్యాస్ కనెక్షను ఎవరి పేరు మీద ఉందని, కనెక్షన్ పొందిన లబ్దిదారులే గ్యాస్ వాడుతున్నారా,ఇతరులు ఎవరైనా వినియోగిస్తున్నారా, వేరే ప్రాంతానికైనా తరలించరా అనే విషయాలను క్లుప్తంగా తెలుసుకునేందుకు బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఆధార నంబర్లు ఏవిధంతానైతే ఆప్‌డేట్ చేసుకోవడం కోసం ఈకేవైసీ విధానాన్ని వినియోగించారో ఆదేవిధంగా గ్యాస్ కనెక్షన్‌లు కూఆ ఆప్‌డేట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం గతంలోనే గ్యాస్ కంపెనీలను ఆదేశించింది. దీంతో కోనరావుపేట మండల కేంద్రంలో ఉన్న హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు ఈ కేవైసీ నిర్వహణ చేపట్టారు. విషయం తెలుసుకున్న కస్టమర్లు ఏజెన్సీ



వద్ద రోజంతా పడిగాపులు పడి, ఈ కేవైసీ ప్రక్రియ చేయించుకుంటున్నారు.అయితే ఈకేవైసీ నమోదు చేసుకునే కస్టమర్లు మాత్రం సంబందిత గ్యాస్ కనెక్షన్ పాసు పుస్తకంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్‌ను వెంట తీసుకెళ్లాలి. ఏజెన్సీలు ఏర్పాటు చేసిన కౌంటర్లకు వెళ్లి బయోమెట్రిక్ ద్వారా వేలి ముంద్రలు వేయాలి. ఒక వేళవేలి ముద్రలు రాకుంటే ఐరిస్ ద్వారా డాటా ఎంట్రీ పూర్తి చేస్తున్నారు.ఈ కేవైసీ చేసుకోవడంలో ఏమి తొందర లేదనీ,గడువు ఏమి లేదనీ, ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేసుకునేలా ఏజెన్సీలు చర్యలు తీసుకుంటారు.



## రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబును

# అభినందించిన మంథని ఎంపిపి



**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం భాద్యతలు స్వీకరించిన సందర్భంగా మంథని మండల ప్రజల పక్షాన మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు కొండ శంకర్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సనా ్మనించారు. సచివాలయంలోని మూడవ బ్లాక్‌లోని మంత్రి శ్రీధర్‌బాబు చాంబర్‌లో ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిపి కొండ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రిగా భాద్యతలు స్వీకరించిన తమ నాయకుడు శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఐటీ రంగంలో ఉదో ్యగావకాశాలు కల్పించటంతో పాటు వివిధ పరిశ్రమలను నెలకొల్పినిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపెట్టనున్నారని ఆయన అన్నారు. ఆయన వెంట పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, కాంగ్రెస్ నాయకులు మూల పురుషోత్తంరెడ్డి తదితరులు ఉన్నారు.

## మొక్కు చెల్లించుకున్న డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల

**మంథని - ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలో ్ల మంథని నియోజకవర్గం నుండి 5వ సారి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఘనవిజయం సాదిసే ్త తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లి శ్రీ వేంకటేశ్వరస్వామికి తలనీలాలు సమర్పిస్తామని మొక్కుకున్న పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ మొక్కు చెల్లించుకుని గురువారం స్వామి వారి ప్రసాదంతో పాటు స్వామివారి శాలువాను ఐటీ మంత్రిగా శ్రీధర్‌బాబు భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంథనిలోని ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు ఘన విజయం సాధించాలనే సంకల ్పంతో కాంగ్రెస్ నాయకులు కష్టపడ్డారని అదేవిధంగా 5వ సారి శ్రీధర్‌బాబు ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే తాను తిరుపతికి వెళ్లి మొక్కు చెల్లించుకున్నట్లు ఆయన తెలిపారు.




## విద్యార్థులకు పాఠాలతో పాటు నైతిక విలువల బోధించాలి

**- జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్**




**ధర్మపురి,ప్రభాతవార్త:** పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువల గురించి బోధించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి జగన్‌మోహన్ ఉపాధ్యాయులకు సూచించారు.ధర్మపురి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను గురువారం డిఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు.సందర్భంగా పాఠశాలల్లోని సౌకర్యాలను పరిశీలించారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ద చూపించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.పాఠశాలల్లో సౌకర్యానికి సంబంధించిన వస్తువులు చెడిపోతే వెంటనే మరమ్మత్తులు చేయించుకోవాలని సూచించారు.అలాగే పాఠశాలలో మెను నిర్వహణ గురించి స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంఈవో భూమయ్య, సిబ్బంది ఉన్నారు.

## మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు

**వార్త కథనానికి స్పందన**

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి మండల కేంద్రానికి చింతామణి చెరువు చుట్టూ నిర్మించిన మురికి కాలువలో నిలిచిపోయిన చెత్తా చెదారాన్ని గురువారం తొలగించారు.పైపులో చెత్త పేరుకుపోవడంతో నిలిచిన మురికి నీరు అనే శీర్షికతో వార్తా పత్రికలో బుధవారం ప్రచురితం కాగా మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. మురికి కాల్వలో ఉన్న చెత్తతో పాటు వాకింగ్ ట్రాక్ పక్కన ఉన్న చెత్తను మున్సిపాలిటీ కార్మికులతో తీయించారు.




# మంత్రి పొన్నంకు క్రీడా సంఘాల అభినందన

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా కరీంనగర్‌కు విచ్చేసిన పొన్నం ప్రభాకర్‌ను గురువారం ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ క్రీడా సంఘాల బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాను అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఉమ్మడి జిల్లాలో క్రీడారంగా అభివృద్ధికి కృషి చేయాలని, పలు క్రీడల్లో అకాడమీలను ఏర్పాటు చేసేందుకు తమ వంతు సహకారాలు అందించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. సుధీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పొన్నం ప్రభాకర్ గతంలో క్రీడా సంబంధిత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని, అదే వైఖరిని ప్రస్తుతం కూడా కొనసాగించాలని వారు కోరారు. పొన్నంను కలిసిన వారిలో రాష్ట్ర జూడో అసోసియేషన్ ఉపాధ్యక్షులు, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, రాష్ట్ర జూడో సంఘం ప్రధాన



కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా రైజింగ్ సంఘం అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు





మొదటి పేజీ తురువాయి..

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తనిఖీలలో వ్యాపారులకు కొత్తగా ఇన్వాయిస్‌లు ఇచ్చే విషయంలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఆడిటర్ తన అసిస్టెంట్లు నకిలీ ఇన్వాయిసులు వ్యాపారులకు ఇస్తూ,మెయిల్,ఫోన్ నెంబర్లు మార్పు చేసి ఫేక్ బిల్లులు,రద్దయిన సొసైటీల పేరుతో ఫేక్ బిల్లుల ద్వారా విక్రయాలు అవకతవకలు జరిగినట్లు,డబ్బులు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు.ఈ లావాదేవిలు సుమారు 280 నుండి 300 కోట్ల వరకు అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించారు.అంతే కాకుండా జిల్లాలోని వ్యాపారుల వద్ద నుండి జిఎస్టీ లావాదేవిల విషయంలో డబ్బులు వసూలు చేయడం నకిలీ పత్రాలు సృష్టించడం వాణిజ్య పనుల శాఖలో డబ్బులు చెల్లించకపోవడం ఇది కొంతకాలం నుంచి నడుస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ఇట్టి టాక్స్ అవకతవకలు విషయంలో వాణిజ్య పనుల శాఖ అధికారులకు ఆడిటర్ తన అసిస్టెంట్ల మధ్య ఏమైనా సంబంధాలు ఉన్నాయో అని విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. కార్యాలయంలో జరిగిన టాక్స్ గోల్మాల్‌పై లోతుగా విచారణ చేస్తే ఇంకా అవకతవకలు బయటపడే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి.ఆడిటర్ తన అసిస్టెంట్‌ను విజిలెన్స్ అధికారులు వారి వెంట తీసుకెళ్లినట్లు సమాచారం.ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.ఈ తనిఖీల్లో వాణిజ్య పన్నుల శాఖ విజిలెన్స్ జాయింట్ కమీషనర్ రవికుమార్,వేణు సిబ్బంది తదితరులు ఉన్నారు.ఈ సోదాలలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన డిప్యూటీ కమిషనర్లు వేణుగోపాల్, బాలాజీ, అసిస్టెంట్ కమిషనర్లు దేవేంధర్, తిరుపతితో పాటు కరీంనగర్ డివిజన్ జాయింట్ కమిషనర్,జగిత్యాల అసిస్టెంట్ కమిషనర్ పాల్గొన్నారు.



# కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టిఎన్జీవోలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల ఎమ్మెల్యేగా మొదటి సారి ఎన్నికైన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల జిల్లా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఎన్జీవో ఉద్యోగులు వారిని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటి పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు అమరేంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌స్వామి, మెహమూద్, సుగుణాకర్, మధుకర్, సురేంధర్‌నాయక్, మోహన్, విష్ణుకిషోర్, కృష్ణహరి, ఉద్యోగులు పాల్గొన్నారు.



# గిరిజన ఉద్యోగ, ప్రజా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నూతన గిరిజన ఎమ్మెల్యేలకు ఆత్మీయ సత్కారం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు ఈనెల 16వ తారీఖున రవీంద్ర బారతి హైదరాబాద్‌లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గిరిజన ఉద్యోగ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో మంత్రి డా.దనసరి అనుసూయ సీతక్కకు,గిరిజన ఎమ్మెల్యేలకు ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన మేదావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, కవులు, కళాకారులు, రచయితలు, యువతి, యువకులు, విద్యార్థులు,గిరిజన ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని,తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్‌నాయక్‌లు తెలిపారు.



# కరీంనగర్ వార్త

## ఆడ పిల్లల సాధికారతే లక్ష్యంగా కమిటీలు

**- ఆడపిల్లలు అన్ని పరిస్థితులను ధైర్యంగా ఎదురుకోవాలి**

**- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో.ఆర్డినేటర్ సంపత్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గురువారం సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో బాలికా సాధికారత క్లబ్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ పాల్గొని బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, లైంగిక దాడులు, బాల్యవివాహాలు, లింగ వివక్ష, ఆరోగ్య సమస్యలు వంటి వాటిని ధైర్యంగా ఎదురుకోవాలని అన్నారు. బాల్య వివాహం చట్టం 2006, లైంగిక నేరల నిరోధక చట్టం 2012 గురించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలు మహిళ శిశు సంక్షేమ 1098, 181 ఉచిత నంబర్స్ ద్వారా సహాయం పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్, చైల్డ్ హెల్ప్ లైన్ టీం సాయికిరణ్, ప్రియాంక, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబాడ్డీ పోటీలు ఎంపికైన టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జేఆర్ విద్యార్థులు



**కోరుట్ల, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్లా జిల్లాలోని అణుపురం గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబాడ్డీ పోటీలు నిర్వహించగా, ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబాడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. పట్టణంలోని టీఎస్‌డబ్ల్యూఎస్ కళాశాలకు చెందిన విద్యార్థులు వినయ్, హర్షవర్ధన్, మనిలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా వారిని కళాశాల ప్రిన్సిపాల్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత, పీఈటీ అజయ్, ప్రణయ్‌లు అభినందించారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు,నా బార్డు ఆధ్వర్యంలో ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల బ్యాంకు చెప్యాలో తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని స్కీమ్స్, లోన్స్, ప్రధాన మంత్రి అటల్ పెన్షన్, సామాజిక భద్రత పథకాల ఇన్సురెన్సుల, పొదుపు సంఘాల గురించి గురువారం గ్రామ ప్రజలకు విభూతి బ్రదర్స్ కల్చర్ సొసైటీ బృందం మహేష్, వినోద్ కళాకారులు మ్యాజిక్ షో,పాటల ద్వారా తెలియజేశారు. తెలంగాణ గ్రామీణ బ్రాంచ్ మేనేజర్ రాంబాబు, బ్యాంకు సిబ్బంది, చెప్యాల ఎంపిటిసి మల్లారెడ్డి, ఖాతాదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బాబోయ్ ఇదేం చలి.. ఇంకా రెండు రోజులు ఇదే పరిస్థితి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





అసలే చలికాలం.. ఆపై మార్గశిర మాసం కావడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గత వారం రోజులుగా చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది.. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పడిపోతుండడంతో గురువారం చలి దానికి తోడు చల్లటి ఈదురుగాలులు తోడవడంతో ఒక్కసారిగా ప్రజలను ఇళ్ల నుండి బయటకు రాకుండా చలి గజగజ వణికిస్తుంది. రామగుండం వాతవారణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం 14.6 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ చలి ఈదురుగాలుల తీవ్రత వల్ల వృద్ధులు, చిన్నారులు, ఇస్నోఫిలియా వ్యాధి గ్రస్తులు చలి భారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సూచనలు చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతవరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గ్రామాలలో ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులు ఇప్పుడిప్పుడే మొదలవుతుండడంతో పశువులు సైతం బయటకు రాలేకపోతున్నాయి. మనుషులతో పాటు కోతులు సైతం చలిని తట్టుకోలేక గుంపుగుంపులుగా అంటిపెట్టుకుని కాలాన్ని గడపుతున్నాయి. గ్రామాలలో ప్రజలు చలిమంటలు కాగుతున్నారు. ఏదిఏమైనప్పటికి డిసెంబర్ చివరి వరకు చలి తీవ్రత నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో భారత తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గురువారం భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రామీణ డక్ సేవకులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం దేశవ్యాప్తంగా నేటి నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెకు హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా హుజురాబాద్ తపాలా కార్యాలయం ముందు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఎన్ఎఫ్‌పిఈ భాగస్వామ్య సంఘాలైన గ్రూప్-సి, గ్రూప్-డి సంఘాల నాయకులు హాజరై తపాలా ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సమ్మె కార్యక్రమంలో పాల్గొన్న భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్-సి రాష్ట్ర అధ్యక్షులు ఊకంటి మహేందర్ మాట్లాడుతూ పోస్టల్ శాఖలో నాటి బ్రిటిష్ కాలం నుండి సమస్యల వలయంలో మగ్గిపోతున్న గ్రామీణ డక్ సేవకుల ఉద్యోగుల జీవితాల్లో ఇప్పటి వరకు ఎలాంటి మార్పు రాకపోవడం శోచనీయ మన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75వసంతాల అమృతకాల మహోత్సవాలు భారత ప్రభుత్వం జరుపుకుంటున్నదని, పోస్టల్ శాఖలో అనేక సాంకేతిక మార్పులు వచ్చినప్పటికి ఆ వ్యవస్థను నమ్ముకుని, ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న గ్రామీణ డక్ సేవకుల ఉద్యోగ స్థితిగతుల్లో నేటి వరకు ఎలాంటి మార్పులు రాకపోవడం వల్లనే కేంద్ర నాయకత్వం ఈ నిరవధిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఉద్యోగుల నేత మహేందర్ అన్నారు. ఏడోవ వేతన కమీషన్ శ్రీ కమలేష్ చంద్ర కమిటీ అనేక సానుకూల అంశాలను గ్రామీణ డక్ సేవకుల ఉద్యోగ జీతభత్యాల్లో, సదుపాయాల్లో మార్పులు సూచించినప్పటికి వాటిని ఈ ప్రభుత్వం అమలు చేయకపోవడం దూరదృష్టకరమన్నారు. జీడిఎస్ ఉద్యోగులను రెగ్యూలర్ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రాడ్యుటి 5లక్షలకు పెంచాలని, 180 రోజుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ ఇవ్వాలని, సీనియర్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీస్‌గాను అదనపు ఇంక్రిమెంట్ ఇవ్వాలని గ్రూప్ ఇన్సూరెన్స్ 5లక్షలకు పెంచి, వారి కుటుంబ మొత్తానికి వెద్య సదుపాయం అందించాలని మహేందర్ డిమాండ్ చేసారు. మా డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మె ఆపేదిలేదని ఆయన తేల్చి చెప్పారు. ప్రజలు ఈ సమ్మెకు సహకరించాలని మహేందర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సమ్మయ్య, రవికుమార్, అమర్, ప్రభాకర్, రజనీకాంత్, సత్యం, సతీష్, రాజేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుకు తిరుమల తిరుపతి దేవస్థానం పట్టు వస్త్రాలు, ప్రసాదం అందజేసిన దొంత రమేష్..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రిగా గురువారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ సమన్వయ కర్త దొంత రమేష్ కలిసి తిరుమల, తిరుపతి దేవస్థానం పట్టు వస్త్రాలు, ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన 6గ్యారెంటీ పథకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించి, ఆరు గ్యారెంటీలను నూటికి నూరు శాతం ప్రతి ఇంటికి అందజేయడానికి సిద్దంగా ఉన్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపినట్లు రమేష్ పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు హామీ

# బాధ్యతలు స్వీకరించిన మంత్రులను సన్మానించిన తుమ్మేటి సమ్మిరెడ్డి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా గురువారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలను కలిసి జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి శాలువాలతో మంత్రులను ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధికి మంత్రులు తమ సహాయ సహకారాలు అందజేస్తామని హామీలు ఇచ్చినట్లు సమ్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకరి రమేష్, సలీం, యగ్గని శ్రీనివాస్, బాషా, ఎంగిలి రామారావులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రులను సన్మానించిన వారిలో ఉన్నారు.

## హుజూరాబాద్ వార్త



# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ

జమ్మికుంట, ప్రభాత వార్త:



తొలిమెట్టు కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో సమర్థవంతంగా నిర్వహించాలని మండల నోడల్ అధికారి పద్మ అన్నారు. జమ్మికుంట మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు మండలంలో పనిచేయుచున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంను ఉద్దేశించి మండల నోడల్ అధికారి పద్మ మాట్లాడుతూ ఈ సమావేశం ఉపాధ్యాయుల వృత్తిపర అభివృద్ధి కోరకు దోహదపడుతుందని, తొలిమెట్టు కార్యక్రమంను అన్ని పాఠశాలలో పూర్తిస్థాయిలో అమలుపరచాలని అన్నారు. బోధన అభ్యసన ప్రక్రియలను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, సమ్మయ్య, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ రాజేశ్వర్ రెడ్డి, రిసోర్స్‌పర్సన్ తాళ్ళ తిరుపతి, రాచపల్లి సరిత, కామిరెడ్డి రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటి విద్యార్థులు రైతులకు అవగాహన

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట కెవికేలో అగ్రికల్చర్ బిఎస్సీ మల్లారెడ్డి యూనివర్సిటీ నుండి వచ్చిన విద్యార్థులు రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్పిరియన్స్ ప్రోగ్రాంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని మోత్కులగూడెం లో రైతుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పిఆర్ఏ పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రైతులకు వారి సమస్యల పరిష్కారం కొరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి రాము, పాతకాల రమేష్, పొనగంటి శ్రీలత, ఎఫ్‌పిఓ చైర్మన్ సంద మహేందర్, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ మహేష్, ప్రశాంతి, వేణుగోపాల్, గ్రామ రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌పై దుండగుల దాడి హేయమైనచర్య

**- పారునంది జలపతి**

తిమ్మాపూర్ ,ప్రభాతవార్త:

పార్లమెంట్ సమావేశాలు సమావేశాలుజరుగుతున్న సమయంలో కొందరు దుండగులు పార్లమెంట్ భవనంలోనికి చోచ్చుకొని వెళ్లి టియర్ గ్యాస్ ను వదిలి నానా అంగామ సృష్టించడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అద్యక్షుడు పారునంది జలపతి.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2001 పార్లమెంట్ పై జరిగిన దాడిలో కొంతమంది భద్రతా సిబ్బంది మరణించారని,మళ్లీ 22 సంవత్సరాలకు అదేరోజున దాడి జరుగడం హేయమై చర్యఅన్నారు ఈ ఘటనకు కారణమైన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు..

# కోల్ ఇండియా జెబిసిసిఐ ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియును ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కోల్ ఇండియా జెబిసిసిఐ ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయిస్తామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై బ్రాంచి అధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యూనియన్‌ను గెలిపిస్తే గెలిపిస్తే, క్యాడర్ స్కీం అమలు చేస్తామని, ప్రమోషన్లలో ఇంక్రిమెంట్లు ఇప్పిస్తామని, బదిలీ వర్కర్లకు ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని అరికడుతామని, హక్కులు రక్షిస్తామని, 190/240 మస్టర్లు నిండిన వెంటనే జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ ఇప్పిస్తామని, యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్లు ఇప్పిస్తామని, కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.జ్యోతి, బిక్షపతి, మేదరి సారయ్య, మండే శ్రీనివాస్, ఆసరి మహేష్, ఆరెపల్లి రాజమౌళి, ఎస్.కె.గౌస్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, కారం సత్తయ్య, వంగల రాములు, తిప్పారపు రాజు, విజయ్ కుమార్, జనార్దన్, వంగల శివరాంరెడ్డి, జె.సత్యనారాయణ, బూర్గుల రాములు, శంకర్ రెడ్డి తదితరులున్నారు.

# సింగరేణి గుర్తింపు సంఘంగా గెలిపిస్తే ప్రధాన సమస్యలను పరిష్కరిస్తాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.


ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మిక వర్గం ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే సంస్థలో కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని సిఐటియు జనరల్ సెక్రటరీ మంద నర్సింహా రావు అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి, నిజాయితీగా నిరంతరం పోరాడుతున్న సిఐటియుని ఈసారి భారీ మెజారిటీతో కార్మిక వర్గం గెలిపించాలని కోరారు. సిఐటియు గెలిస్తే ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన 29వేల కోట్ల బకాయిలు వసూలు చేయిస్తామని, కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయి స్తామని, పెర్క్స్ మీద ఇన్ కం ట్యాక్స్ రీయం బర్స్ మెంట్ ఇప్పి స్తామని, కొత్త భూగర్భ గనుల ఏర్పా టుకు కృషి చేస్తా మని, సింగరేణి ఆసుప త్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకాలు, వైద్య సౌకర్యాలు కల్పిస్తామని, మూత పడిన సింగరేణి స్కూల్స్‌ను, మారు పేర్ల సమస్య పరిష్కరిస్తామని, డిపెండెంట్ల వయస్సు పరిమితిని 40 సంవత్సరాలకు పెంచుతామని, మహిళా ఉద్యోగులకు చట్టపరమైన హక్కులు కల్పిస్తామని, తదితర ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.




ఈ సమావేశంలో నాయకులు ముత్యం రావు, ప్రవీణ్ కుమార్, బి.సంతోష్, ఉల్లి మొగిలి, విజయ్‌కుమార్ రెడ్డి, కొమురయ్య, వెంకటేశ్వర్లు, కుమార్, గోపాల్, ప్రభాకర్, ఎండి.పాషా, రాజేష్, వేణుగోపాల్ తదితరులున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ఈ ప్రభుత్వమయినా పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ ఒక ప్రకటనలో కోరారు. గత 23 సంవత్సరాలుగా వెయ్యి రూపాయల గౌరవ వేతనంతో ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించామని, తెలంగాణ మధ్యాహ్న భోజన యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో 68 రోజులు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడి సాధించామని, అప్పటికి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా రెండు సార్లు ప్రకటన చేసి, మూడోసారి ఎన్నికల్లో వచ్చే లోపు 2వేలు మాత్రమే అమలు పరిచిందని, పెంచిన 2వేలు కూడా 18 నెలల తరువాత అమలు పరిచిందని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతి బుధవారం మధ్యాహ్న భోజనం పరిశీలించడం మంచి పరిణామమని, మంచి భోజనం అందాలంటే అధికారులు కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు మెస్ బిల్లుల వేతనం అందించాలని కోరారు. ఇప్పటి వరకు దాదాపు 9నెలల నుంచి మధ్యాహ్న భోజన మెస్ బిల్లులు కానీ, గౌరవ వేతనం కానీ అందలేదని, రామగుండం మండలాలలో పెరిగిన గౌరవ వేతనం ఇప్పటి వరకు అందలేదని, 9, 10వ తరగతులకు దాదాపు నాలుగు నెలల మధ్యాహ్న భోజన ఆకార్మికులకు మెస్ బిల్లులు ఇప్పటి వరకు ప్రభుత్వం చెల్లించలేదని, కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమైన తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో ఆర్థిక దోపిడీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయ జోక్యం వల్లనే ఆర్థిక దోపిడీ జరిగి నేడు కార్మిక వర్గానికి జీతాలు ఇవ్వడానికి యాజమాన్యం ఇబ్బందులు పడుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లిపోశం అన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఎక్స్ ప్లోరేషన్, సివిల్, రీజనల్ ల్యాబ్‌లలో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగటం వల్ల సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి నిధులు విచ్చలవిడిగా ఇతర ప్రాంతాలకు కేటాయించి, లాభాల్లో నడిచే కంపెనీని దివాళా తీసే స్థితికి తీసుకువచ్చారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరంపాటు పడే ఎఐటియుసిని గుర్తింపు సంఘంగా ఈ సారి జరిగే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. సమావేశాల్లో నాయకులు గౌతం గోవర్ధన్, కన్నం లక్ష్మీనారాయణ, బోగ సతీష్‌బాబు, ఆకునూరి శంకరయ్య, బోయిని స్వామి, మానాల శ్రీనివాస్, వొన్నాల లక్ష్మీనారాయణ, జెరిపోతుల దేవయ్య, రాజిరెడ్డి, ఎం.సత్యనారాయణ, ఎన్.రామకృష్ణ రావు, ఎం.ఎ.గౌస్, పదాల కనకరాజు, బూడిద మల్లేష్, బుర్ర భాస్కర్, సిర్ర మైసయ్య, ఎర్రగొల్ల చేరాలు, సిరిసిల్ల మల్లేష్, శనిగల శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, కె.శ్రీనివాస రావు, వినయ్, విక్రం, గంగారపు చంద్రయ్య, మోరే సమ్మయ్య, ఫకీర్ అహ్మద్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## నిత్యవసర సరుకులు, బ్రెడ్ల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం ఈసెఈ చదువుతున్న విద్యార్థులు అందరూ కలిసి విరాళంగా సేకరించి డబ్బులతో స్థానిక స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో దివ్యాంగులకు సోప్స్, షాంపూలు, నిత్యవసర సరుకులు, బ్రెడ్, బిస్కెట్లు, పండ్లను గురువారం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, ఏవో సురేష్, రాజిరెడ్డి, ఎంబిఎ సీనియర్ అధ్యాపకుడు రామ్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రిగా బాధ్య తలు స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచారం, ప్రజా సంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దనసరి అనసూయ (సీతక్క)ను కూడా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపారు.

## రాఘవాపూర్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోకో పోటీల నిర్వహణకు సిద్ధం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నేడు జడ్పిహెచ్ఎస్ రాఘవాపూర్ పాఠశా లలో ఉమ్మడి కరీం నగర్ జిల్లా కోకో పోటీలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ వి.హనుమంతు తెలి పారు. ఉమ్మడి కరీం నగర్ జిల్లా పరిధి సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల క్రీడాకారులు అండర్ 14 బాల బాలికలు నేడు జరుగబోయే క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకర్, శ్రీనివాస్, లక్ష్మీప్రసన్న, మాల, శ్రీలత, సుజన్య తదితరులున్నారు.

# 16న బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ నేతల విస్తృత సమావేశం

**-దిశా నిర్దేశం చేయనున్న బండి సంజయ్**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 16న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులతో శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్స్‌లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 5 జిల్లాల అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్‌తో పాటు 40 మండలాల పరిధిలోని మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మొదలు జిల్లా, రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరర్లను ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై చర్చించడంతో పాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రణాళిక రూపొందించనున్నారు. బీజేపీకి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో కార్యకర్తల్లో స్తబ్ధత నెలకొన్న నేపథ్యంలో వారిని యాక్టివేట్ చేయడమే లక్ష్యంగా బండి సంజయ్ ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పార్లమెంట్ సమావేశాల అనంతరం కరీంనగర్ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తద్వారా గ్రామ, మండల స్థాయిలోని కార్యకర్తలందరిని ఎన్నికలకు సమాయత్తం చేసేలా బండి సంజయ్ ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్నారు. అందులో భాగంగానే ఈ నెలఖరులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దాదాపు 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో కరీంనగర్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు బండి సంజయ్ సిద్ధమవుతున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షుల నుండి పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నేతలంతా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అట్లాగే పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారిని కూడా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అందులో భాగంగా ఒక్కో మండలం నుండి కనీసం వంద మంది కార్యకర్తలను జాబితాను సిద్ధం చేసి వారిని ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించనున్నారు. వేలాది మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నందున అందుకు తగిన వేదికను జిల్లా నేతలు పరిశీలిస్తున్నారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానం ఈ సమావేశానికి తగిన వేదిక అవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. రెండు రోజుల్లో ఈ సమావేశ తేదిని, వేదికను ఖరారు చేయనున్నారు.



చొప్పదండి వార్త

## బాలికల గురుకులంలో హోమియోపతి ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో కరీంనగర్‌లోని డాక్టర్ కేర్ హోమియోపతి హాస్పిటల్, డా.ఎమ్ రెడ్డి బ్రాంచి ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో హోమియోపతి ప్రముఖ వైద్యులు డా. కోదాటి డెవిడ్‌రాజ్ మాట్లాడుతూ వివిధ వ్యాధుల నివారణ అవగాహన కల్పించారు. పాఠశాలలోని బోధన బోధనేతర సిబ్బందికి వైద్య సేవలను అందించారు. అందరికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి హోమియో మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ అలివేలు, డా. సుతేజ్ ఫార్మసిస్టు నాగరాజు, రిసిప్షనిస్టు అమూల్య, డా. కేర్ హోమియో సిబ్బంది పాల్గొని వారి సేవలను అందించారు.

## మంత్రి పొన్నంకు క్రీడా సంఘాల అభినందన

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా కరీంనగర్‌కు విచ్చేసిన పొన్నం ప్రభాకర్‌ను గురువారం ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ క్రీడా సంఘాల బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాను అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఉమ్మడి జిల్లాలో క్రీడారంగా అభివృద్ధికి కృషి చేయాలని, పలు క్రీడల్లో అకాడమీలను ఏర్పాటు చేసేందుకు తమ వంతు సహకారాలు అందించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన పొన్నం ప్రభాకర్ గతంలో క్రీడా సంబంధిత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని, అదే వైఖరిని ప్రస్తుతం కూడా కొనసాగించాలని వారు కోరారు. పొన్నంను కలిసిన వారిలో రాష్ట్ర జూడో అసోసియేషన్ ఉపాధ్యక్షులు, మానేరు విద్యాసంస్థల అధినేత కదారి అనంతరెడ్డి, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా రైజింగ్ సంఘం అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆడ పిల్లల సాధికారతే లక్ష్యంగా కమిటీలు

**-ఆడపిల్లలు అన్ని పరిస్థితులను ధైర్యంగా ఎదురుకోవాలి**

**-చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో.ఆర్డినేటర్ సంపత్**



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:
గురువారం సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో బాలికా సాధికారత క్లబ్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ పాల్గొని బాలికలు ఎదుర్కొంటున్న వేధింపులు, లైంగిక దాడులు, బాల్యవివాహాలు, లింగ వివక్ష, ఆరోగ్య సమస్యలు వంటి వాటిని ధైర్యంగా ఎదురుకోవాలని అన్నారు. బాల్య వివాహం చట్టం 2006, లైంగిక నేరల నిరోధక చట్టం 2012 గురించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలు మహిళ శిశు సంక్షేమ 1098, 181 ఉచిత నంబర్స్ ద్వారా సహాయం పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేందర్, చైల్డ్ హెల్ప్ లైన్ టీం సాయికిరణ్, ప్రియాంక, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## 18న శ్రీచైతన్యలో మెగా జాబ్ మేళా

చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండిపట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఈనెల 18న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని చొప్పదండితోపాటు పరిసరా ప్రాంత నిరుద్యోగ విద్యార్థులు సౌకర్యార్థం తమ కళాశాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు వారి విద్యార్హత ధృవీకరణ పత్రాలతో ఈనెల 18 సోమవారంన కళాశాలలో హాజరుకావాలని కోరారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రమాద భీమా చెక్కు పంపిణీ చేసిన గాయత్రి బ్యాంక్

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలోని గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వారు తమ ఖాతాదారులైన మద్దూరి రాజు ప్రమాదవశాత్తు మరణించగా ది గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నందు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాద భీమా 1 లక్ష రూపాయల చెక్కుని మృతుని తండ్రి మద్దూరి కృష్ణమూర్తికి జమ్మికుంట తహశీల్దార్ మార్కాల రజిని సమక్షంలో జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ అందజేశారు. అనంతరం జమ్మికుంట తహశీల్దార్ మార్కాల రజిని మాట్లాడుతూ గాయత్రి బ్యాంక్ ఖాతాదారులకు బ్యాంక్ సేవింగ్ తో పాటు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంక్‌లో సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కేవలం ఆధార్ కార్డ్, పాన్ కార్డుతో వచ్చినట్లయితే పాస్ ఫోటోలు జిరాక్స్‌లు బ్యాంకులోనే తీసి సేవింగ్ ఖాతాలు ఓపెన్ చేయబతాయని, ఈ సదవాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని గాయత్రి బ్యాంక్ మేనేజర్ ఒద్దుల మహేందర్ తెలిపారు.



## మంత్రి సీతక్కను కలిసిన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్

ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :
ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ములుగు అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిచిన సీతక్క పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించినందున ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు రియాజ్ మీర్జా తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఆమెను కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు సీతక్కకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎస్‌సిఎస్‌ఎంహెచ్ హాస్టల్ కోసం విద్యార్థుల ఎదురు చూపులు

**ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి**

ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :
ఎస్‌సిఎస్‌ఎంహెచ్ హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారని, హాస్టల్ కోసం విద్యార్థులు ఎదురు చూస్తున్నారని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్‌ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి ములుగు జిల్లా కేంద్రంలో ఎస్‌సిఎస్‌ఎంహెచ్ హాస్టల్‌ను మంజూరు చేస్తామని హామీలు ఇచ్చి ఏజెన్సీ ప్రాంతాల నుండి వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, ఏటురునాగారం, తాడ్వాయి ప్రాంతాల నుండి ములుగు జిల్లా కేంద్రంలో చదువుకునే విద్యార్థులకు ఎస్సీఎస్ఎంహెచ్ హాస్టల్ లేక విద్యార్థులు గతం నుంచి రూం కిరాయిలు తీసుకొని ఉంటున్నారు. విద్యార్థులకు రూం రెంట్ కట్టలేక తినడానికి తిండి లేక విద్యార్థులు చదువు మధ్యలోనే ఆగిపోతుందని వారు అన్నారు. గత ప్రభుత్వానికి అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే హాస్టల్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

*నల్లగొండఅర్బన్, డిసెంబర్ 14,(ప్రభాతవార్త):*

నల్లగొండ నుండి ముషంపల్లి మీదుగా ధర్మాపురం వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ. 100కోట్లను మంజూరు చేసిన రాష్ట్ర రహదారులు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీ జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఖయ్యుమ్ బాబా ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ముషంపల్లి రోడ్డును ఎవరు పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారై నడవడానికి కూడా వీలు లేకుండా మారిందని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హయాంలోనే ఆది బీటిరోడ్డుగా మారిందని,కానీ ఆ తర్వాత దానిని ఎవరు పట్టించుకోలేదని అన్నారు. సాయి నగర్‌ప్రాంతంలో రోడ్డు మొత్తం గుంతలుగా మారినప్పటికీ అప్పటి ఎమ్మెల్యే అక్కడ కనీసం మట్టి కూడా పోయించే ప్రయత్నం చేయలేదని అన్నారు. ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతో మంది గాయాల పాలయ్యారని దీంతో రోడ్డు అభివృద్ధి కోసం ఎంతో మంది ఎన్నోసార్లు ఆందోళనలు చేసినప్పటి నాటి పాలకుల్లో చలనం లేకుండా పోయిందన్నారు. మళ్ళీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి కావడంతో నిధులు మంజూరు చేశారని, తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే మొదటి సంతకం దీనిపైనే



చేయడం ప్రజలందరూ గర్వపడాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎండి ఖలీల్, కౌన్సిలర్లు ప్రదీప్‌నాయక్, కరుణాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మాతంగి సైదులు, ఆమెన్, అశోక్,కలకొండ విజయ్, తాహిర్,ఎండి పాషా, అబ్బుల్, లక్ష్మారెడ్డి, కత్తుల రమేష్, బోధనం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రేన్ డ్రైవర్ మృతి

*పెద్దవూర, డిసెంబర్ 14 (ప్రభాతవార్త):*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి మాచర్ల డిపోకు చెందిన సూపర్ లగ్జరీ డ్రైవర్ 37మంది ప్రయాణికులను తీసుకుని హైద్రాబాద్ వెళ్లుతుండగా రాత్రి 12గంటల సమయంలో పెద్దవూర మండల పరిధిలో తుంగతుర్తి గ్రామం స్టేజీ వద్దకు రాగా అక్కడ ఒక టిప్పర్ లారీ బ్రేక్ డౌన్ అవడం వల్ల సదరు లారీ డ్రైవర్ టిప్పర్‌ను నిర్లక్ష్యంగా రోడ్డు దించకుండా పార్క్ చేయడంతో, మాచర్ల నుండి వస్తున్న బస్ టిప్పర్ లారీను వెనుక నుండి ఢీకొట్టింది. అట్టి ప్రమాదంలో బస్ డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయినాయి. ఢీకొట్టుకున్న వాహనాలను రెండు క్రేన్ల సహాయంతో ప్రక్కకు తీస్తుండగా, ఒక క్రేన్ డ్రైవర్ టిప్పర్ లారీకు తాళ్లు కదుతుండగా, ఇంకో క్రేన్ ప్రమాదవశాత్తు ముందుకు జరగడంతో డ్రైవర్ విజయ్‌కుమార్ చౌరస్య ఆర్‌బైఔ బీహార్(40) అతను టిప్పర్ లారీ క్రేన్ల మధ్య ఇరుక్కుని చనిపోవడం జరిగింది. ఇట్టి విషయంలో మృతుడి సద్దకుడు అజయ్ చౌరస్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ రమేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఒక అబ్బాయి, ఒక అమ్మాయి సంతానం కలరు. మృతుడు సుంకిశాల ప్రాజెక్టులో క్రేయిన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అతని కుటుంబ సభ్యులు బీహార్‌లో ఉంటారని తెలిపారు.

## విఆర్‌పి జిల్లా ఇన్చార్జ్‌గా నూనె సురేష్

*దేవరకొండ,14డిసెంబర్,(ప్రభాతవార్త):*



దేవరకొండ మండల తూర్పుపల్లి గ్రామానికి చెందిన నూనె సురేష్‌ను విద్యార్థుల రాజకీయ పార్టీ (విఆర్‌పి) నల్లగొండ జిల్లా ఇన్చార్జ్‌గా విఆర్‌పి రాష్ట్ర అధ్యక్షులు యెచ్చు సునిల్ నియమించారు. ఈ సందర్భంగా నూతన ఇన్చార్జ్ సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానని అన్నారు.నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని అన్నారు.నిరుద్యోగులకు ఉపాధిఅవకాశాలు కల్పించాలని కోరారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత విద్య వైద్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజా ఉద్యమాల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా బలమైన ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన చెప్పారు.జిల్లా ఇన్చార్జ్‌గా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు యెచ్చు సునీల్,రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

## ఉన్నత పాఠశాలకు నైట్ వాచ్‌మెన్‌ను నియమిస్తాం

*పాలకవీడు, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



పాలకవీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నైట్ వాచ్‌మెన్‌ను నియమిస్తానని జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. మండలంలోని పలు కార్యాలయాలను, పాఠశాలలను, అంగన్‌వాడీ కే ంద్రాలను, రేషన్ దుకాణాలను, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో మౌళిక వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువులను స్వయంగా చూశారు. పోషికాహారం సరిగ్గా అందుతున్నాయా అని ఆరా తీశారు. గ్రామ స్థాయిలో అధికారుల పనితీరును మండల తహసీల్దార్ శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తిలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోపాల్, ఎంపిడివో వెంకటాచారి, ఏపీవో రాజు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న అన్నదానాలు

*చౌటుప్పల్, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులకు ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. గురువారం కోగంటి సూర్యచంద్-సుష్మా దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్‌గుప్తా, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, డా॥సుమన్ కల్యాణ్, పెద్దగోని రమేష్‌గౌడ్, అంతటి రాము, గుత్తికొండ సుదీర్, టి.నాగరాజు, రాజేష్, మాదని సంపత్, జిట్ట కృష్ణ తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు స్మార్ట్ టీవీల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*



జ॥ప్రభుత్వ పాఠశాలలను మరింతల బలోపేతం చేయడం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని డిఇఓ నారాయణరెడ్డి, నారాయణ పురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ వారు నారాయణపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సమకూర్చిన స్మార్ట్ టీవీలను బందారి మయూరి రెడ్డి వారి సమక్షంలో గురువారం ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల్లో ఈ టీవీల ప్రాధాన్యత ఉంటుందన్నారు. గతంలో వలిగొండ మండలంలో టీవీలను అందజేశామని, అక్కడ వచ్చిన స్పందనతోనే నారాయణపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సమకూర్చామన్నారు. వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ మయూరిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, వలిగొండ ఎంపిపి నూతి రమేష్ రాజు, ఎంఇఓ శ్రీధర్, టీటీఏ అధ్యక్షులు వంశీరెడ్డి, మళిపెద్ది నవీన్, సర్పంచు సికిలమెట్ల శ్రీహరి, ఎంపిటిసి గాలయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## ఏబివిపి జాతీయ కార్యవర్గంలో దేవరకొండకు చోటు

**.....ఢిల్లీలో ఏబివిపి 69వ ఆవిర్భావ జాతీయ మహాసభలు**

**...జాతీయ కార్యవర్గ సభ్యులుగా రామకృష్ణ**

*దేవరకొండ,14డిసెంబర్,(ప్రభాతవార్త):*



ఈ నెల 7నుండి 10వ తేదీవరకు ఢిల్లీలో జరుగుతున్న జాతీయ మహాసభలలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఎబివిపి నాయకులతో కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ కమిటిలోకి దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన ఉడుతల రామకృష్ణ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆయన గతంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బాధ్యతల్లో పని చేశారు. ప్రస్తుతం జాతీయ కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించబోతున్న సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన ఎంపికపట్ల హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో జాతీయ కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు అప్పగించిన జాతీయ శాఖకు, పెద్దలకు , విద్యార్థిపరిషత్ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో అనేక రకాల విద్యారంగ, సామాజిక సమస్యలపట్ల నిరంతరం స్పందిస్తూ విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ వివిధ కార్యక్రమాలతో ఏబివిపి పనిని బలోపేతం చేస్తానని తెలియజేశారు.

## మొక్కు తీర్చుకున్న బాబా

*నల్లగొండఅర్బన్, డిసెంబర్ 14,(ప్రభాతవార్త):*



నల్లగొండ పట్టణంలోని పెద్దబండ 20వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాబా ఇటీవల నిర్వహించిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలిస్తే జాన్ పహాడ్ దర్గాకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలవడంతో పాటు రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గురువారం పెద్దబండ నుండి జాన్‌పహాడ్ వరకు పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, బొజ్జ నాగరాజు, శ్రీరాములు, రావుల శేకర్, కర్నాటి లింగస్వామి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, పాక పరమేష్, తదితరులు మద్దతు తెలిపారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలో పేద గిరిజనులకు చెందిన 47 ఎకరాల భూములను దౌర్జన్యంగా అక్రమించడమే కాకుండా గుండాలతో బెదిరించి గిరిజనుల చేత సంతకాలు చేయించి తన పేరుపై పట్టా చేయించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్, రాష్ట్ర కమిటి సభ్యులు పాపానాయక్, వినోద్‌నాయక్, బాబునాయక్, నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపురం గ్రామపరిధిలో నిరుపేద లంబాడిల భూములను అక్రమంగా తన పేరు మీద పట్టా చేయించుకున్న మల్లారెడ్డిని, అందుకు సహకరించిన తహశీల్ధార్‌లను ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడం శోచనీయమన్నారు. మల్లారెడ్డి అక్రమించిన భూములను తిరిగి గిరిజనులకు అప్పగించాలని, 420, ఎస్‌సిఎస్‌టి అట్రాసిటీ కేసులు



నమోదైనందున మల్లారెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అందోళన చేపడుతామన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన 5వ వార్డ్ కౌన్సిలర్ అలక సరిత

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలీ ట 5వవార్డ్ కౌన్సిలర్ అలక సరిత గురువారం బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్య క్షుడు కొణతం చినవెంకటరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, నూకల సుగుణమ్మ, చింతమళ్ల సైదులు, సైదా, మచ్చ శ్రీను, సైబాల్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడిపై దాడి

## మనస్థాపంతో గడ్డి మందు తాగి మృతి

తిరుమలగిరి 14 ప్రభాతవార్త



మండలంలోని తొండ గ్రామంలో యువకుడిపై అదే గ్రామానికి చెందిన 8 మంది యువకులు దాడి చేయడంతో తీవ్ర గాయాలై నొప్పులు భరించలేక ఆ తరువాత గడ్డి మందు తాగి బుధవారం హైదరాబాదులోని ఆసుపత్రిలో మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రూపని సతీష్(29) హైదరాబాదులో పనులు చేసుకుంటూ నివాసం ఉంటున్నారు. శాసన సభ ఎన్నికలకు ఓట్లు వేయడానికి నవంబర్ 30న తన భార్య పిల్లలతో తొండ గ్రామానికి వచ్చారు. అదేరోజు హైదరాబాదుకు వెళ్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన ఎనిమిది మంది యువకులు సతీష్‌ని పిలిచి తీవ్రంగా కొట్టారని నొప్పులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడానికి గడ్డి మందు తాగినట్లు తెలిపారు. హైదరాబాదులో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని దాడికి పాల్పడిన యువకుల ఇంట్లో వేయడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు మృతుని కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి మృతదేహాన్ని తన ఇంటికి తీసుకొని వెళ్లే విధంగా చేశారు.

### ప్రాణం ఖరీదు 12 లక్షలు..?

రూపని సతీష్ మృతికి కారణమైన ఎనిమిది మంది యువకుల కుటుంబాలకు 12 లక్షల రూపాయలు జరిమానా వేసినట్లు తెలుస్తుంది. ప్రాణాలు తీసి జరిమానాలు చెల్లిస్తారా అని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యువకుడి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి కాని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఖరీదు కట్టించడం ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన చిరంజీవి

అడ్డగూడూరు, ప్రభాతవార్త :



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను మండలానికి చెందిన టీపీసీసీ సభ్యుడు ఇటికాల చిరంజీవి సచివాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో మహిళలకు సముచిత స్థానం కల్పించారని కొనియాడారు. వారి వెంట డీసీసీ నాయకులు బొస్క సాగర్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ జిల్లా ఏర్పాటును ప్రకటించాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ జిల్లా ఏర్పాటును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటి సభ్యులు మాలోతు దశరథనాయక్, మోహన్‌రావు, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్‌లు కోరారు. గురువారం స్థానికంగా వారు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయం మేరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రస్తుత శాసనసభ సమావేశంలో ప్రకటించాలని కోరారు. నూతన శాసనసభ్యులుగా ఎన్నికైన బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల అభిష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలన్నారు. జిల్లా ఏర్పాటు హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ విషయమై ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు జిల్లా ఏర్పాటులో ప్రత్యేక చొరచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు కవిత, జోసెఫ్, జ్వాల వెంకటేశ్వర్లు, జయరాజు, దుర్గాప్రసాద్, మురళీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీలార్ జమీరోద్దిన్

మాడ్గులపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



త్వరలో జరుగనున్న పార్లమెంట్, గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మాడ్గులపల్లి మండల తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్ షేక్ జమీరోద్దిన్ అధికారులతో కలిసి మండలంలోని ఇందుగుల, కోయలపాడు ఆగామోత్కూర్ గ్రామాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణకు అవసరమైన విద్యుత్, తదితర వసతులను స్థానిక బిఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్తర్‌ఆలీ, మండల రెవిన్యూ సర్వేయర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు

మఠంపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని వర్ధాపురం గ్రామానికి ఉపసర్పంచ్ బి.శంకరయ్య చెక్ పవర్‌ను రద్దుచేస్తూ డిఎల్‌పివో ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడివో జానకిరాములుగురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించిన ఎంబిల చెక్‌లపై సంతకాలు చేయకుండా ఇబ్బ ందులకు గురి చేస్తున్నాడని డిఎల్‌పివో ఎంక్వయిరీలో తేలడంతో ఉపసర్పంచ్ చెక్ పవర్ రద్దుచేస్తూ తాత్కాలికంగా ఎంపివోకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు.

# టెండర్ కం బహిరంగ వేలం వాయిదా

మఠంపల్లి డిసెంబర్ 14 పభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో తలనీలాలు సేకరించుకొనుటకు, కొబ్బరికాయలు అమ్ముకొన ుటకు, పూలు అమ్ముకొనుటకు గురువారం టెండర్ కం బహిరంగ వేలం ఉదయం 10గంట లకు ఆలయ ప్రాంగణంలో నిర్వ హించా రు. శ్రీఆది వరాహలక్ష్మినర్సి ంహవేణుగోపాలస్వా మి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎంపి. లక్ష్మణరావు, దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు పర వ్యవేక్షణలో ఈ వేలం పాట జరిగింది. డిపాజిట్‌దారులు డిపాజిట్ చెల్లించి సరైన పాట పాడనందున వేల ంను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే వేలంపాట తేదీలను తెలియజేస్తామని వారు. తెలిపారు. ఈ కార ్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, పాలకమండలి సభ్యులు వెంకటనారాయణ, కంబాల రామయ్య, ఏసిరెడ్డి కామేశ్వరమ్మ, మన్నెం శేషిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన శక్తి అధ్వర్యంలో గిరిజన ఎమ్మెల్యేలకు సన్మానం

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఈనెల 16న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో గిరిజన ఎవె ్మల్యేలకు అత్మీయ సత్కార సం ్మాన కార్యక్రమాన్ని గిరిజన శక్తి అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షు లు ధీరావత్ లింగానాయక్ పేరొ ్కన్నారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ఎమ్మెల్యేల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, గిరిజనులు, ప్రజలు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రతాప్‌సింగ్, హన్మంతునాయక్, వెంకన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# వరల్డ్ స్కిల్ కాంపిటేషన్ లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:
వరల్డ్ స్కిల్ కాంపిటీషన్స్ – 2024 ఫ్రాన్స్‌లో నిర్వహించుటకు షెడ్యూల్ చేయడం జరిగిందని, ఈ కాంపిటీషన్ లో పాల్గొనేందుకు గాను ఆసక్తి గల అభ్యర్థులు ఈ డిసెంబర్ 20లోగా ఆన్‌లైన్ లో స్కిల్ ఇండియా డిజిటల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులకు సుమారు 50కి పైగా నైపుణ్యాలతో పోటీపడవచ్చునని, ఇందులో ప్రధానంగా ఆటోమొబైల్ సిఎంసి మిల్లింగ్, టెక్నాలజీ, బ్రేకరీ, బ్యూటి తెరఫీ, క్లౌడ్ కంప్యూటరింగ్, గ్రాఫిక్ డిజైన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఐటి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఫర్ బిజినెస్ జైనరీ, వాటిలో నైపుణ్యత ప్రదర్శించేందుకు గాను జిల్లా రాష్ట్ర, ప్రీ నేషన్, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అకవాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ తెలిపారు.

## క్రికెట్ ప్రపంచ కప్‌కు ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా యువకుడు అవినాష్ రావు

ముస్తాబాద్, ప్రభాతవార్త:



ఇండియా అండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్ జట్టులో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఎరవెల్లి అవినాష్ రావు ఎంపికయ్యాడు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన ఎర్రవెల్లి లక్ష్మణ్ రావు సుష్మ దంపతుల కుమారుడు ఎరవెల్లి అవినాష్ రావు. చిన్న నాటి నుంచే క్రికెట్‌పై మక్కువ పెంచుకున్న యువకుడు దక్షిణాఫ్రికాలో జరిగే అండర్ 19 క్రికెట్ ప్రపంచ కప్‌కు బ్యాట్స్‌మెన్, వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధ్యం కానిది ఏమీ లేదు అని నిరూపించాడు అవినాష్ రావు. వరల్డ్ కప్‌కు ఎంపిక కావడం పట్ల రాష్ట్ర, జిల్లా, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అతని తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గెలిచినా... ఓడినా... ప్రజల మధ్యలోనే ఉంటా

### - స్థానిక సంస్థ ఎన్నికల్లో మా సత్తా చాటుతాం

వేములవాడ, ప్రభాతవార్త:



గెలిచిన, ఓడిన ప్రజల కష్ట సుఖాల్లో పాల్పంచుకుంటానని, జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలాన్ని చూపిస్తామని బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహా రావు అన్నారు. గురువారం వేములవాడలోని ఆయన నివాసంలో వేములవాడ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో నియోజక వర్గంలోని మండలాల నుంచి జడ్పిటిసిలు, ఎంపిపిలు, మండల అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలను భవిష్యత్ కార్యాచరణలను ఉద్దేశించి లక్ష్మీనర్సింహా రావు మాట్లాడుతూ మాకు గెలుపు, ఓటములతో పని లేదని, వేములవాడ నియోజక వర్గ అభివృద్ధి కోసం మా పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. మాదంతా బిఆర్ఎస్ కుటుంబమని, కలిసికట్టుగా ప్రతిపక్ష పార్టీ పాత్ర వహించడంలో కీలకంగా వ్యవహరిస్తామని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి, వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆయా మండలాల జడ్పిటిసిలు, ఎంపిపిలు, గ్రామ సర్పంచ్‌లు, ప్యాక్స్ చైర్మన్‌లు, పట్టణ కౌన్సెలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నియోజక వర్గ స్థాయి యువజన విభాగం నాయకులు, పార్టీ సీనియర్ కార్యకర్తలు, నాయకులు తదితరులున్నారు.

## అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

చందుర్తి, ప్రభాతవార్త:



కులం పేరుతో దూషించారని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి గురువారం విచారణ చేపట్టారు. డీఎస్పీ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల గ్రామానికి చెందిన రొండి బాలవ్వ అనే మహిళా రైతు ఇదే గ్రామానికి చెందిన పులి వికాస్, పల్లికొండ లక్ష్మి, పల్లికొండ మంజుల కలిసి తమ వ్యవసాయ భూమిని అక్రమంగా దున్నుతున్నారని ఈ నెల 9న బాలవ్వ వారిని ప్రశ్నించింది. దీంతో వారు ఆవేశానికి లోనై తనను కులం పేరుతో దూషించారని బాలవ్వ చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి గురువారం విచారణ చేపట్టారు. ఈ విచారణలో చందుర్తి ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో వర్క్ షప్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:
తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నవిద్యార్థులకు ఫ్రంట్‌ఎండ్ టెక్నాలజీస్ అనే అంశంపై టాస్క్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటుగా జరిగే వర్క్ షాప్ ను గురువారం కళాశాల చైర్మన్ గంగ్ర శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ వలన విద్యార్థులు తాము సొంతంగా వెబ్‌సైట్‌ను రూపొందించుకొని దానిలో వారియొక్క నైపుణ్యాలను పొందు పర్చుకోవచ్చని తెలిపారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సీ.హెచ్ శ్రీనివాస్‌మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా నూతన పరిజ్ఞానంపై దృష్టిపారించి క్రొత్త టెక్నాలజీ నేర్చుకోవాలని తెలిపారు.టాస్క్ ట్రైనర్ సిరిచందన విద్యార్థులకు ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీస్‌గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి,ఎన్ చంద్రమౌళి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మొదటి సారి కీలక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆకాంక్షించారు.

## బిఎల్ఓలతో తహశీల్దార్ సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం తహశీల్దార్ బండి రాజేశ్వరీ గురువారం తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఓటరు లిస్ట్ స్పెషల్ సమ్మరి రివిజన్ 2024పై ఈ సమావేశాన్ని చేపట్టారు. 01.01.2024 నాటికి 18 సంవత్సరాలు పైబడిన యువతీ, యువకులకు ఫారం 6 ద్వారా ఓటరు నమోదు చేయాలని, అదేవిధంగా చనిపోయిన, గ్రామం నుంచి వెళ్లిపోయిన, వివాహం జరిగిన వెళ్లిన వారికి ఫారం 7, ఫారం 8 ద్వారా ఇంటి నెంబర్ వారీగా, కుటుంబం అంతా ఒకే పోలింగ్ కేంద్రం వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ ఉదయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, గిర్దావర్ శ్రీధర్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాకేష్

మల్యాల, ప్రభాత వార్త:



అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మండల కేంద్రమైన మల్యాలకు చెందిన మల్యాల రాకేష్ నియమితులయ్యారు. ఏబివిపి 69వ జాతీయ మహాసభలు ఢిల్లీలో జరిగిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటిని ఏర్పాటు చేశారు. ఇందులో ఇప్పటికే కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి జిల్లా కరీంనగర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాకేష్ ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. మండల కేంద్రమైన మల్యాల చెందిన రాకేష్ కి ఈ అవకాశం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణానికై మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మల్యాల మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం వద్ద మహిళ సంఘ నాయకులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సిఎం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి ఉచిత బస్ సౌకర్యం వల్ల మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు భద్రత కూడా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు అంజలి, ప్రతినిధులు రజిని, శ్యామల, పుష్పలత, సుమలత, అకౌంటెంట్ సరితతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు.

## మల్యాలలో తపాలా ఉద్యోగుల సమ్మె

మల్యాల, ప్రభాత వార్త:



ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం మల్యాల మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను అమలు పరచాలని, సివిల్ సర్వెంట్ హోదా కల్పించి సీనియర్లకు ఇంక్రిమెంట్ ఇవ్వాలని, టార్గెట్ల పేరుతో ఉద్యోగులను వేధింపులను నిలిపివేయాలని, కమలేష్ చంద్ర కమిటి ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపాల ఉద్యోగులు చాంద్, బొజ్జ నర్సయ్య, శ్రీనివాస్, భాస్కర్, సర్వర్, వాసు, కృష్ణ, నవీన్, మురళి, అలేందర్ తో పాటు పలువురు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

# స్పీకర్ ఎన్నికకు సహకరించిన విపక్ష సభ్యులకు ధన్యవాదాలు

**- రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీదర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ మూడవ శాసనసభ స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవంగా ఎను న్నకోవటానికి సహకరించిన మిత్రపక్షాల సభ్యునితో పాటు వివక్ష సభ్యులకు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు గురువారం అసెంబ్లీలో మాట్లాడుతూ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ సీ ్వకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎను న్నకోవటానికి సహకరించాలని తాము మిత్రపక్షమైన సిపిఐ, విపపక్ష పార ్టలైన బిఆర్ఎస్, మజ్లిస్ పార్టీను కోరిన వెంటనే వారు స్పీకర్‌ఎన్నిక ఏకగ్రీవం కావటానికి ప్రత్యక్షంగా సహకరించారని అదేవిధంగా బిజెపి పార ్ట పరోక్షంగా సహకరించిందన్నారు. మంచి సాంప్రదాయం ఏర్పాటైయ్యే విధంగా మూడవ శాసనసభ సభ్యులు సహకారం అందించినందుకు ఆయన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తన తండ్రి శ్రీపాదరావు కూడ అసెంబ్లీ సీ ్వకర్‌గా వ్యవహరించారని అందుచేత ఆస్థానంపైన తమకు ఎల్లప్పుడు గౌరవం ఉంటుందన్నారు.



# 16న బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ నేతల విస్తృత సమావేశం

**- దిశా నిర్దేశం చేయనున్న బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 16న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులతో శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్స్‌లో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 5 జిల్లాల అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్‌తో పాటు 40 మండలాల పరిధిలోని మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మొదలు జిల్లా, రాష్ట్ర స్థాయి ఆఫీస్ బేరర్లను ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై చర్చించడంతో పాటు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రణాళిక రూపొందించనున్నారు. బీజేపీకి ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో కార్యకర్తల్లో స్తబ్దత నెలకొన్న నేపథ్యంలో వారిని యాక్టివేట్ చేయడమే లక్ష్యంగా బండి సంజయ్ ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పార్లమెంట్ సమావేశాల అనంతరం కరీంనగర్ పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తద్వారా గ్రామ, మండల స్థాయిలోని కార్యకర్తలందరిని ఎన్నికలకు సమాయత్తం చేసేలా బండి సంజయ్ ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్నారు. అందులో భాగంగానే ఈ నెలఖరులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దాదాపు 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో కరీంనగర్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు బండి సంజయ్ సిద్ధమవుతున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షుల నుండి పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నేతలంతా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అట్లాగే పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారిని కూడా ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. అందులో భాగంగా ఒక్కో మండలం నుండి కనీసం వంద మంది కార్యకర్తలను జాబితాను సిద్ధం చేసి వారిని ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించనున్నారు. వేలాది మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నందున అందుకు తగిన వేదికను జిల్లా నేతలు పరిశీలిస్తున్నారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానం ఈ సమావేశానికి తగిన వేదిక అవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. రెండు రోజుల్లో ఈ సమావేశ తేదిని, వేదికను ఖరారు చేయనున్నారు.

# లొంకకేసారం అభివృద్ధికి నిధులు కేటాయించండి

**- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ ఎండి.మంజూర్**




**రామగిరి- ప్రభాతవార్త:** లొంకకేసారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం మరియు బ్రిడ్జి,వీదిధీపాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతిపత్రం అందజేసిన లొంకకేసారం సర్పంచ్ ఎండి.మంజూర్. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని లొంకకేసారం మరియు కల్వచర్ల గ్రామాలకు సంబంధించి రైతులు,ప్రజల రాకపోకలకు వీలు లేకుండా మద్యలో వాగు ఉన్నందున వాగు పైన బ్రిడ్జి వేసి లొంకకేసారం ఖబ్రస్థాన్ నుండి పెద్దమ్మతల్లి ఆలయం మీదుగా మారుతి నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు కేటాయించవలసిందిగా కలెక్టర్ ను వారు కోరారు.అదేవిధంగా లొంకకేసారం లోని క్రీడా ప్రాంగణం నుండి వైకుంఠధామం వరకు నిత్యం రైతులు,ప్రజలు వెళ్ళే ప్రధాన రహదారి సరిగా లేనందున మరియు రోడ్డుకు ఇరువైపుల వీది దీపాలు లేకపోవడం,వర్షాకాలం సమయంలో రహదారి బురదమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారని అన్నారు.అలాగే వైకుంఠదామానికి వెళ్ళడానికి వీలు లేకుండా మద్యలో ఉన్నటువంటి ఎస్సారెస్సి కెనాల్ పై ఉన్న చిన్న బ్రిడ్జిని కాస్త వెడల్పు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించగలరని కలెక్టర్‌కి తెలిపారు.దీనిని దృష్టిలో ఉంచుకోని సీసీ రోడ్డు నిర్మాణం,వీదిదీపాలు,బ్రిడ్జి కొరకు నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను సర్పంచ్ మంజూర్ కోరడం జరిగింది.వారివెంట కల్వచర్ల మాజీ సర్పంచ్ దేవ రామస్వామి ఉన్నారు.

# ఆరోగ్యవంతమైన, తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

**- అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఆరోగ్యవంతమైన,తప్పులు లేని ఓటరు జాబితాను పకడ్బంధీగా సిద్దం చేయాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు.ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున జిల్లా,మండల అధికారులు,కళాశాలల ప్రిన్సిపల్‌లతో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జనవరి 1,2024 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరి పేరును ఓటరుగా నమోదు చేయాలని,ముఖ్యంగా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పేర్లు వారి జన్మతేది నాటికి ఆయా క్వార్టర్ కట్ ఆఫ్ తేది నాటికి 18 ఏళ్లునిండిన యువత పేరును నమోదు చేయాలని తెలిపారు.జనవరి 1,2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తి పేరును ఫారం 6లో ఫిజికల్‌గా గాని లేదా యాప్ ద్వారా గాని నమోదు చేయాలని తెలిపారు. మార్పులు, చేర్పులు, సవరణలకు, పిడబ్ల్యూడి ఓటర్లకు ఫారం 7లో నమోదు చేసి సమర్పించాలని తెలిపారు. స్వీప్ నోడల్ అధికారి లక్ష్మినారాయణ మాట్లాడుతూ,కళాశాల్లో చదువుతున్న యువత పుట్టిన తేదిలను పరిశీలించి ఓటరుగా నమోదు చేయాలని, అందుకు క్రిటికల్ అనాలిసిస్ చేయాలని తెలిపారు.కళాశాల్లో అంబాజిడర్లను పరిశీలించి,అప్‌డేట్ చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం,అవగాహన కార్యక్రమాలు పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది నిర్వహించాలని కోరారు. ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, తప్పిపోయిన ఓటర్ల పేర్లను మరల నమోదు చేయించాలని, భార్యభర్తల పేర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో జిల్లా,మండల అధికారులు, కళాశాలల ప్రిన్సిపల్ మున్సిపల్ కమీషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.




# పెద్దపల్లి టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశమివ్వండి

**- టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును కోరిన టిడిపి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** త్వరలో జరుగబోయే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో తెలంగాణ దేశం పార్టీ అన్ని పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టేందుకు సిద్ధమైందని టిడిపి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి తెలిపారు. ఇందులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసిన కోరినట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి తెలిపారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారని తిరుపతి తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మాదిగ సామాజిక వర్గం వారు 2లక్షల 85వేల మంది ఓటర్స్ ఉన్నారని, తాను మాదిగ సామాజిక వర్గానికి చెందిన వాడిగా గతంలో పార్లమెంట్ పరిధిలో అన్ని గ్రామాలతో తనకు సంబంధాలు ఉన్నాయని, అనుభవం ఉన్న తనను త్వరలోనే జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పార్టీ అధిష్టానం నిలబెడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తే రాబోయే కాలంలో పెద్దపల్లి పార్లమెంట్‌లో తెలుగుదేశం జెండా ఎగురవేస్తామని అన్నారు.



# మంత్రి పొంగులేటికి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నేత చక్రధర్ రెడ్డి

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా గురువారం తెలంగాణ అంబేద్కర్ సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిను రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కనమేని చక్రధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా మెదక్ ఎమ్మెల్యేగా గెలిచిన రోహిత్ రావుకు ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.



